


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ప్రైవేటు నుంచి ప్రభుత్వ బడులకు..**

- విద్యా సంస్కరణల ఫలితం
- లోకేష్ అభినందనలు

7

# మన మంచీ చెప్పండి.. వాళ్ల కుట్రలూ ఎండగట్టండి!





- వైసీపీ అబద్ధాలపట్ల అనుక్షణం అప్రమత్తం
- నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరు తిరిగొస్తుంది
- ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేదంటే టాటా అంటారు
- ప్రతి ఎమ్మెల్యేతో ముఖాముఖి మాట్లాడతా... మంచి చెడులు వివరిస్తా
- ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లుంటే సరి చేసుకుందాం
- సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి... కళ్లముందున్న వాస్తవమిది
- పార్టీకి పునాదుల్లాంటి కార్యకర్తలను విస్మరించొద్దు
- శ్రేణులకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' సమావేశం
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల బాధ్యులు
- నెలపాటు ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు జాతీయాధ్యక్షుడి ఆదేశం

2

## ఇంటింటికీ సుపరిపాలన విజయాలు




- ఏడాదిలో అభివృద్ధిపై ప్రచారం చేయాలి
- కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నాం
- సీనియర్ల అనుభవం, యువశక్తి తోడు కావాలి
- విజయంలో కార్యకర్తల కష్టం ఉంది.. మరువొద్దు
- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఉండాలి
- ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు
- జూలై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి
- టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో నారా లోకేష్

5

## మీ ఏడుపులే.. మాకు దీవెనలు!

- విద్యావ్యవస్థ గాడిన పడుతుంటే
- అంత కడుపుమంట ఎందుకు?
- ఈసెట్ మీరు ఎప్పుడు పెట్టారో కూడా తెలియదా?
- జూలై మూడోవారానికే
- మేం కౌన్సిలింగ్ పూర్తిచేస్తాం
- జగన్‌రెడ్డికి నారా లోకేష్ కౌంటర్




అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత జగన్‌రెడ్డికి ఎక్స్ వేదిక గా మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మీ ఏడుపులే మాకు దీవెనలు..ఐదేళ్లు విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసి పోయారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ విద్యావ్యవస్థను గాడిన పెట్టడం చూసి మీకు కడుపుమంట రావడం సహజం. మీ హయాంలో ఈసెట్ ఎప్పుడు కౌన్సిలింగ్ పెట్టారో కూడా మీకు స్పృహ లేదు. కొవిడ్ తరువాత మీరు 2022 సెప్టెంబర్‌లో, 2023 జూలై చివరికి ఈసెట్ కౌన్సిలింగ్ పూర్తి చేసిన మీరు.. మమ్మల్ని విమర్శించటం మీ అజ్ఞానానికి నిదర్శనం. మేము ప్రభుత్వంలోకి రాగానే ఈసెట్ మొదటి కౌన్సిలింగ్ జూలై మూడో వారం కల్లా పూర్తి చేశాం. ఈ ఏడాది కూడా మొదటి కౌన్సిలింగ్‌ని జూలై మూడోవారానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.



## ఐటీ ప్రతినిధులకు విందు

- క్వాంటం వ్యాలీపై నేడు నేషనల్ వర్క్‌షాప్

అమరావతిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై సోమవారం జరగనున్న నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన దిగ్గజ ఐటీ సంస్థల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు గారు తన నివా సంలో డిన్నర్ ఇచ్చారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.

## సుపరిపాలనను సుస్థిరం చేద్దాం



- 2029లోనూ గెలుపును కొనసాగిద్దాం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

6

# మన మంచీ చెప్పండి.. వాళ్ల కుట్రలూ ఎండగట్టండి!



- వైసీపీ అబద్ధాలపట్ల అనుక్షణం అప్రమత్తం
- నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరు తిరిగొస్తుంది
- ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేదంటే టాటా అంటారు
- ప్రతి ఎమ్మెల్యేతో ముఖాముఖి మాట్లాడతా... మంచి చెడులు వివరిస్తా
- ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లుంటే సరి చేసుకుందాం
- సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి... కళ్లముందున్న వాస్తవమిది
- పార్టీకి పునాదుల్లాంటి కార్యకర్తలను విస్మరించొద్దు
- శ్రేణులకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' సమావేశం
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల బాధ్యులు
- నెలపాటు ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు జాతీయాధ్యక్షుడి ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ కార్యాచరణ చేపట్టింది. కార్యక్రమంలో పార్టీ అధినాయకత్వం మొదలుకుని పార్టీ కార్యకర్త వరకూ డోర్ టు డోర్ ప్రచారాన్ని నెలపాటు నిర్వహించేలా టీడీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. దీనికి సన్నాహక సమావేశంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో ఆదివారం సదస్సు నిర్వహించారు. సదస్సులో టీడీపీ అధినేత, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "ఏడాదికాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసింది. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు.. ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తోన్న కుట్రలనూ ప్రజలకు వివరించాలి. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసంవైపు తీసుకెళ్తామని ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ మాటిచ్చాం. ప్రజలు నమ్మి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాన్ని కట్టబెట్టారు. నమ్మి ఆదరించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఉన్న ఇబ్బందులనూ సవివరంగా చెప్పండి

'ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేసిన పనుల్ని వివరించండి. చేసిన పనులు చెప్పడంతో పాటు.. అమలుకాని పనులు ఎందుకు అవ్వలేదో చెప్పాల్సిన బాధ్యతా మనపై ఉంది. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే అంత ఆదరిస్తారు. పనిచేయడం ఒక ఎత్తు... ప్రజలకు అందుబాటులో ఉండటం మరొకఎత్తు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు దౌర్జన్యాలు చేసినా ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. మొహమాటాలకు పోకుండా గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేశాం. సోషల్ రీ-ఇంజనీరింగ్ చేశాం. 2014లో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశాం. కానీ రాజకీయం మరిచిపోయాం. చేసింది చెప్పుకోలేకపోయాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## నాటి తప్పులు పునరావృతం కానివ్వొద్దు

"2014లో రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుకుంటూ ఎవరికీ ఇబ్బంది లేకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో ఏరాష్ట్రం చేయని విధంగా చేసి చూపించాం. కానీ చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలు చెప్పారు. లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్టు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించారు. కుట్రలు పన్నారు. 2019 ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. సాక్షిలో గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేశారు. నేనూ నిజమేనేమో అనుకున్నాను. హత్య చేసిన వాళ్లు జాగ్రత్తపడ్డారు. కంట్రోల్ చేయాల్సిన మనం ఏమరపాటుకు గురయ్యాం. బెడ్రూం, బాత్రూంలో రక్తంకడిగి శవానికి కుట్లు వేయించి ఫ్రీజర్‌లో పెట్టారు. పోస్టుమార్టం చేయాలని వివేకా కూతురు సునీతారెడ్డి అడిగి తర్వాత పోస్టుమార్టం చేయగా గొడ్డలివేటని తేలింది. అప్పుడు మళ్లీ మాటమార్చి... నా తండ్రిని చంపారు, మా బాబాయిని చంపారు, నన్ను అనాథను చేశారని మాట్లాడితే రాష్ట్రం నమ్మింది. అలాగే కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక కూడా ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇలా వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని లైటుగా తీసుకోకూడదు. మనం చేస్తున్న మంచిని ఏస్థాయిలో వివరిస్తున్నామో.. వారి కుట్రలనూ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## అందరి గురించి తెలుసు... సర్వేలు చేయిస్తున్నా

"ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు, పాలనగురించి చాలా రకాలుగా సర్వేలు చేయిస్తున్నా. ఏదో ఒక్క సర్వే కాదు.. రకరకాల మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నా. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో రియల్ టైమ్‌లో తెలుసుకుంటున్నా. ఏ నాయకుడు ఏ విధంగా ప్రజలకు పనులు చేస్తున్నారో కూడా తెలుసుకుంటున్నా. మనం ఏంచేశామనే అంశంతో పాటు.. ప్రజలు, కార్యకర్తలతో ఎలా వ్యవహరిస్తారోననేది కూడా ముఖ్యం. కష్టపడి పని చేసేవారికి మంచి పదవులు దక్కుతాయి. ఏడాది ముందు ఎన్నికల కోసం పని చేస్తే ప్రజలు నమ్మరు. అందుకే మొదటినుంచే పొరపాట్లు సరిదిద్దుకుని, పాలనలో లోటుపాట్లు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలుంటే సరి చేసుకుందాం. ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. పార్టీ కోసం అంకితమై పనిచేసే వారిని గుర్తించుకుని పనియాల్సిన బాధ్యత మనపై ఉంది. వారసులైనా సరే.. పని చేస్తేనే వారికి పదవులు వస్తాయి. లేకుంటే వారికో నమస్కారం పెట్టేస్తాను. ఎర్రన్నాయుడు పార్టీ కోసం పనిచేశారు. రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి అయ్యారు. బాలయోగి మరణించిన సమయంలో హరీష్ చిన్నవాడు. ఇప్పుడు ఆయనకు సీటు ఇచ్చి ఎంపీ చేశాం. మాకు వారసత్వం ఉంది. పని చేయం అని చెప్తే కుదరదు. కష్టపడే వారికి చేయూతనిస్తా... దాన్ని మీరు నిలబెట్టుకోవాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేలతో భేటీలు నిర్వహిస్తా..

"ఎమ్మెల్యేలతో భేటీ అవుతాను. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలతో ముఖాముఖి అయ్యాను. ఎమ్మెల్యేలు చెప్పింది ఓపిగ్గా వింటా.. వారు చెప్పిన వాటిల్లో ఆచరించదగ్గవి ఉంటే అమలు చేస్తా. అలాగే ఎమ్మెల్యేల్లో ఏమైనా తప్పులుంటే వారికే చెబుతా. సరిచేసుకోవడానికి టైమ్ ఇస్తా. ఎలా సరిచేసుకోవాలోననే అంశంపై సలహాలు, సూచనలు చేస్తా. మారితే ఆనందిస్తా... లేదంటే మొహమాటం లేకుండా నిర్ణయం తీసుకుంటాను. ఇదేదో ఎమ్మెల్యేలకే కాదు... నా సొంత నియోజకర్గంలో ఎవరు తప్పు చేసిన పక్కనపెడతా. డబ్బులుంటే గెలుస్తామని భావించడానికి లేదు. ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యకర్తల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు పంచడం బాధాకరం. పింఛన్లు ఇచ్చి, ఊరూరా రోడ్లు వేసి, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి కూడా డబ్బులు పంచాలనుకోవడం మంచిది కాదు. ప్రజలకు ఎవరు అందుబాటులో ఉంటారో వారికే ప్రజలు ఓట్లు వేస్తారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసినా 11 సీట్లు మాత్రమే వచ్చాయి. అన్నింటికీ డబ్బులు పనిచేయవు. ఆదర్శవంతమైన, అభివృద్ధి రాజకీయాలు చేద్దాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు

"వైకుంఠపాళి అభివృద్ధి వద్దు. సుస్థిర ప్రభుత్వం ఉండటం చాలాముఖ్యం. సింగపూర్‌లో 60 ఏళ్లుగా ఒకేపార్టీ అధికారంలో ఉంది. 2004, 2019లో టీడీపీ మళ్లీ గెలిచివుంటే రాష్ట్ర రూపురేఖలు మారేవి. గత పాలకుల వల్ల రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. దీన్ని తిరిగి రాబట్టాలంటే కొంత సమయం పడుతుంది. మన ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెడుతున్నారు. ఏడాదిలో రూ.9.34 వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, జిందాల్, ఎల్జీవంటి కంపెనీలు వచ్చాయి. సీమలో ఎయిరో స్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం సూర్యఘర్ రూఫ్‌టాప్ కింద 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నాం. ప్రజలకు మాటిచ్చిన ప్రకారం విధ్వంసం నుంచి వికాసంవైపు మళ్లాం. ఏడాదిలో అన్నీ చేశామని చెప్పడం లేదు. అందుకే సుపరిపాలనలో తొలి అడుగు అని చెప్తున్నాం. ఎన్నికల సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని సహకరించారు. ప్రజలు ఇచ్చిన ఎంపీ స్థానాలు రాష్ట్ర పరపతికి ఉపయోపడుతున్నాయి. టీడీపీ ఎప్పుడూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయదు, చేయలేదు. విశ్వసనీయతకు

# మన మంచి చెప్పండి.. వాళ్ల కుట్రలూ ఎండగట్టండి!



2వ పేజీ తరువాయి..

మారుపేరుగా రాజకీయాలు చేశాం. 2014, 2024లో కూడా కేంద్రంనుంచి సహకారం అందిన సహకారాన్ని రాష్ట్టాభివృద్ధికి ఉపయోగించుకుంటున్నాం. కేంద్ర సహకారం లేకుంటే వెంటిలేటర్‌పై నుంచి వచ్చే అవకాశం కూడా ఉండేది కాదు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కివెళ్లింది” అని చంద్రబాబు అన్నారు.

### సంక్షేమంలో మనమే... అభివృద్ధిలోనూ మనమే

‘దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం. తల్లికి వందనం కింద 67.27 లక్షలమంది విద్యార్థులకు పథకం వర్తింపజేశాం. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. కోకోకు రైతులకు కిలోకు రూ.50, మామిడికి కేజీకి రూ.4లు ఇస్తున్నాం. పొగాకును కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం. ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది. అదేరోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. పాలసీలు ఎంతమంచివైనా అమల్లో తూట్లు పొడిస్తే సమస్యలు వస్తాయి. ఎవరి పరిధిలో వారు పనిచేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. పనులు వేగంగా సాగుతున్నాయి. ఏడాదిన్నరలో పోలవరం పూర్తవతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకొచ్చాం. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం. వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఆగస్టు నెలకు 703కు పెంచుతాం. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీని ప్రమోట్ చేశా... నేడు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేస్తున్నాం. టెక్నాలజీ వాడకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది. దేశంలోనే మొదటిసారి క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు



చేస్తున్నాం.” అని చంద్రబాబు అన్నారు.

### రాజకీయ ముసుగేసుకున్న క్రిమినల్సుతో నష్టం

‘రానురాను రాజకీయాలు పూర్తిగా మారిపోతున్నాయి, ఆర్థిక ఉగ్రవాదులు రాజకీయాల్లోకి వచ్చారు. ఉగ్రవాదం ప్రపంచానికి ఎంత ప్రమాదమో, ఆర్థిక ఉగ్రవాదం కూడా దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అంతే ప్రమాదకరం. రాజకీయం ముసుగేసుకుని, నేరస్తులు తిరుగుతున్నారు. రౌడీలు రాజకీయ ముసుగు వేసుకున్నప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదంలో పడతాం. దీనికి 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. కోడికత్తి, గులకరాయి డ్రామాల తోపాటు ప్రతిపక్షంలోకి వచ్చాక ఇంటిముందు గడ్డికాలిపోయింది, సెక్యూరిటీ లేదని గోల చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఇవ్వండంటే ఇచ్చేది లేదంటున్నారు. రాజకీయ నాయకలను పరామర్శించడంలో తప్పులేదు.. కానీ గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లనా.? రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌పై చర్యలు తీసుకుంటే తప్పా.? కారు టైరు కిందపడి మనిషి చనిపోతే పట్టించుకోకుండా పక్కకు ఈడ్చి పడేశారు. ఇదేనా సామాజిక బాధ్యత? సొంత పత్రిక, ఛానల్‌లో తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. ప్రజల భద్రతే నాకు, ఎన్డీయే ప్రభుత్వానికి ముఖ్యం. కులం, మతం పేరుతో రెచ్చగొడుతున్నారు. పాస్టర్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే పోలీసులు చంపారని అంటున్నారు. ఆధారాలు ఇవ్వమంటే ఇవ్వరు. తప్పుడు ప్రచారాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండండి. దేశంలో ఏ పార్టీ పేపరు, టీవీ పెట్టలేదు. ఏ పార్టీ ఇలా బరితెగించి ప్రవర్తించడంలేదు. పేపరు, టీవీనే కాపాడతాయి అనుకుంటే 11 సీట్లు వచ్చేవి కావు. ప్రజల్ని మభ్యపెట్టడనికి మాత్రమే పనికొస్తాయి’ అని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు.

### *మళ్లీ అదే విషం చిమ్ముతున్నారు*

గతంలో అమరావతి రాజధానిపై విష ప్రచారం చేసి వివిధ సంస్థలనుంచి వచ్చే రుణాలు ఇవ్వకుండా చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఇప్పుడు మైనింగ్‌పై అదే అబద్ధాలు చెప్పి లేఖలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మద్య నిషేధం చేస్తామని చెప్పి ఆ ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తేవడం తప్పు. కేంద్రం ఎంతివ్వాలో అంతే మొత్తంలో రుణం తీసుకుంటున్నా. కార్యకర్తలు, ప్రజల్లో ఆశలు ఉన్నాయి. 2029లో గెలుపే నా ప్రణాళిక. హార్డ్ వర్క్ కాదు...స్మార్ట్ వర్క్ చేయండి. ఆ స్కిల్స్ మీకు ఉంటే ఏంజాయ్ చేస్తూ పని చేయవచ్చు. ఇష్టం లేకుండా పని చేస్తే కష్టంగా ఉంటుంది’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.





# ఉల్లాసంగా..
# ఉత్సాహంగా

సుపరిపాలనలో తొలి అడుగు పేరిట టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సరదాగా ముచ్చటించారు.






















చైతన్యరథం

# ఇంటింటికీ సుపరిపాలన విజయాలు




- ఏడాదిలో అభివృద్ధిపై ప్రచారం చేయాలి
- కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నాం
- సీనియర్ల అనుభవం, యువశక్తి తోడు కావాలి
- విజయంలో కార్యకర్తల కష్టం ఉంది.. మరువొద్దు
- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఉండాలి
- ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు
- జూలై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి
- టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయ వంతం చేయాలని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని, ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. సుపరిపాలనలో- తొలి అడుగు" కార్యక్ర మాన్ని నెలరోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. 2024 ఎన్నికల్లో మనల్ని ఊహించని విధంగా 94 శాతం సీట్లతో ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత వైసీపీ పాలకులకు ఉన్న అహంకారం. ఈ గెలుపు వెనుక కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాద యాత్ర ప్రారభించినప్పుడు కబ్ సిస్టమ్ (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మన నాయకుడు చంద్రబాబు చెప్పారు. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చిన తర్వాతే మన బూత్‌లు పటిష్టం అయ్యాయి. అనేక కార్యక్రమాలు మన చేయ గలుగుతున్నాం. దీనిని మనం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

## ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు

పార్టీనే సుప్రీం. దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే. అందుకే ప్రతి జిల్లా, నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయం నిర్మించాలని చెప్పాం. మనం ఎక్కడ కూర్చోవా లో ప్రజలే నిర్ణయిస్తారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని తెలిపారు.

## ప్రతి హామీ అమలు లక్ష్యంతో పనిచేస్తున్నాం

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తల్లికి వందనం అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. ఆర్థిక వనరులు సమకూర్చుకుని అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మనం అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నట్లే వ్యవహరించా లి.. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలి.. ఇటీవల ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడు పొగాకు రైతుల సమస్య ఉందని తెలుసుకున్నా. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం. పెట్టుబడులు తీసుకువచ్చేందుకే అహర్నిశలు కష్టపడుతున్నా. మన నియోజకవర్గ కోసం కష్టపడాలి..మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

## కష్టపడిన కార్యకర్తలను మరువద్దు

దేశం, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది మనం పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికేనని చెప్పారు. దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి ఆనాటి పాలనలో చూశాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఇక్కడ సమా వేశమయ్యాం. 164 మంది ఎమ్మెల్యేల్లో 88 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. మంత్రివర్గంలో ఉన్న 25 మందిలో 17 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది ప్రతిపక్షంలో ఉండగా వేధింపులకు గురైనవారు ఉన్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అక్రమ కేసులు నమోదైన వారు ఉన్నారు. కష్టపడిన కార్యకర్తలను మరువద్దని కోరుతున్నా. వారిని విస్మరించకుండా ఉండేందుకే పరిశీలకులను వేయడం జరి గింది. పార్టీ పిలుపు నిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసు కోవాలి.

## మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం

మహిళలను ప్రోత్సహించేందుకు కబ్స్‌లో కో కన్వీనర్ పదవి తీసుకువచ్చాం. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వా ములను చేస్తాం. కమిటీలు వేసేముందు స్థానిక నాయకత్వంతో మాట్లాడాలి. కేఎస్ఎస్‌లు 90 శాతం పూర్తి చేశాం. బూత్‌లు 82, యూనిట్‌లు 80 శాతం, క్లస్టర్ 80 శాతం పూర్తి చేయడం జరి గింది. అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఆయా కమిటీల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. జూలై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి. పరిశీలకులకు కూడా బాధ్యత ఉంది. కుప్పంలో సంస్థాగత నిర్మాణం వల్లే అక్కడ వరుసగా విజయం సాధిస్తున్నారు. కచ్చితంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## సీనియర్ల అనుభవానికి యువశక్తి తోడవ్వాలి

సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది. సీనియర్లే పార్టీకి కాపలా కాశారు. నాలుగు దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారు. దీనిని మనం మర్చిపోకూడదు. పార్టీ పదవుల విషయంలో దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలి. అందరినీ కలుపుకుపోవాలి. నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం బాగా చేసిన వారిలో మంత్రి నిమ్మల నెం.1గా ఉన్నారు. మంగళగిరి ఐదో స్థానంలో ఉంది. మనలో పోటీతత్వం రావాలి. బాగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించాలి. తన నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా బాగా పనిచేసిన కార్యకర్తలను సత్కరిస్తున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. నెలరోజుల పాటు తూ.చ. తప్పకుం డా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సుపరిపాలనను సుస్థిరం చేద్దాం

- 2029లోనూ గెలుపును కొనసాగిద్దాం
- చంద్రబాబు నాయకత్వంలోనే స్వర్ణాంధ్ర
- బీసీలందరికి ఇచ్చిన గౌరవం ఇది
- పేదలంటే ఆయనకు అపారమైన ప్రేమ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్




మంగళగిరి(చైతన్యరథం): ప్రజా నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సుపరిపాలనే లక్ష్యంగా ప్రతి నాయకుడు ముందుకు నడిచి 2029 గెలుపు ధ్యేయంగా మనందరం పనిచేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో వారు ప్రసంగించారు. అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక బీసీ బిడ్డనైన నాకు అవకాశం కల్పించడం బీసీలందరికి ఇచ్చిన గౌరవం. పేద, బడుగు బలహీన వర్గాల పట్ల చంద్రబాబుకు ఉన్న ప్రేమ ఆపారమైనది.. వారి ఉన్నతే మన అధినేత లక్ష్యం. స్థిరమైన నాయకత్వం ధృడమైన నాయత్వం మనకు చంద్రబాబు, యువనేత నారా లోకేష్ ద్వారా ఉంది. కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేయాలి. ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు మనం చేస్తున్న మేలును తెలియజేసి సుపరిపాలనను ఎళ్లకాలం కొనసాగేలా కృషి చేయాలి.. అరాచక వైసీపీని పాతాళంలో పాతిపెట్టి ప్రజా సంక్షేమం కోసం కృషిచేస్తున్న పార్టీకి ప్రజలు అండగా ఉండేలా మన కార్యక్రమాలు ఉండాలని పిలుపునిచ్చారు.



**చంద్రబాబు విజన్ ఆదర్శం**

**మంత్రి టీజీ భరత్**

చంద్రబాబు విజన్ 2020ని ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గంలో విజన్ యాత్రను చేపట్టాను. డోర్ టు డోర్ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నా. ప్రతి ఇంటికి వెళ్లి పలకరించా. కిందిస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడే మనకు ప్రజల సమస్యలు తెలు స్తా యి. డోర్ టు డోర్ వెళ్లినప్పుడు ఓర్పు సహనం ఉండాలి. ప్రజలకు ఒప్పిగ్గా సమాధానం చెప్పాలి.. వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలు చేస్తారు అప్రమ త్తంగా ఉండాలి. గడప గడపకు వెళ్లినప్పుడే గ్రౌండ్ రియాల్టీ తెలుస్తుంది. ప్రజలకు చేరువ కావచ్చు. ప్రజా నాయకుడిగా మారవచ్చు. టీవీలు ఇప్పుడున్న సోషల్ మీడియా ద్వారా మనకు తెలిసేది.. తెలియ జెప్పేది 50 శాతం మాత్రమే. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి.. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలి. దీనికి మన అధినేత చంద్రబాబే మనకు ఆదర్శం. ప్రభుత్వ కార్యక్రమాలు, చేస్తు న్న చేయబోయే కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి చెప్పాలి. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని అర్హులకు అందేలా చూడాలి. పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరు పాటుప డాలి. విజన్ 2047 లక్ష్యంలో భాగంగా సువర్ణాంధ్ర ప్రదేశ్ ధ్యేయంగా మనం ముందుకువెళ్లాలని కోరారు.



**కార్యకర్తగానే పనిచేస్తున్నా**

**ఎంపీ బైరెడ్డి శబరి**

నంద్యాలలో నేను ఓడిపోతానని భయపెట్టారు. అయితే మన అధినేత చంద్రబాబు నిన్ను నేను గెలిపి స్తానని నాకు భరోసా ఇచ్చి భారీ విజయంతో నన్ను గెలిపించారు. చెప్పినట్లే ఏడు నియోజకవర్గాలో విజ యం సాధించాం. గత అరాచక పాలనలో నంద్యాల లో చంద్రబాబును అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టారు. అయినా చెదరలేదు, బెదరలేదు. ఎంపీగా గెలిచాక చంద్రబాబు నాకు చెప్పిన మాట.. నువ్వు ఎంపీగా పనిచేయొద్దు కార్యకర్తగా పనిచేయమన్నారు.. నేను అలాగే ఒక కార్యకర్తగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్నాను. డాక్టర్‌కు హ్యూమన్ టచ్ ఎంత ఇంపార్టెంటో.. పొలిటీషియన్‌కు కూడా హ్యూమన్ టచ్ అంతే అవసరమని యువనేత లోకేష్ తెలిపారు. నాపై నాడు కేసులు పెట్టినా భయప డలేదు.. గత అరాచక పాలకులకు ఎదురెళ్లి నిలబ డ్డాను. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేశాను.. ప్రజలు ఇచ్చిన గెలుపును వారి గెలుపుగా భావించి ప్రజలతో ఉంటూ నిత్యం వారి సమస్యల పరిస్కారానికి పని చేస్తున్నా. మొదటి నుంచి టీడీపీ మహిళలకు పెద్దపీట వేస్తుంది. మహిళా సంక్షేమానికి కృషి చేస్తుంది. దీనికి మా పార్లమెంట్‌లో ఫాతిమాబీ ఉదాహరణ. ఆమె తీసుకున్న అవార్డులే నిదర్శనం. మహిళా శ్రేయస్సు, సంక్షేమం కోసం ఆది నుండే మన చంద్రన్న ప్రత్యేక దృష్టిపెట్టారు. మహిళల పురోగతితోనే సమాజ వికాసం సాధ్యమని నమ్మి వారికి పెద్దపీట వేసిన చరిత్ర టీడీపీదేనని ఉద్ఘాటించారు.



**చేసిన మేలును వివరించి చెప్పాలి**

**కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును ప్రతి నాయ కుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లి చెప్పాలి.. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యల ను పరిష్కరించాలి. చేస్తున్న పనులను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. అమరావతిపై ఉన్న అపోహను తొలగించాలి. నేడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మనం ముందుకు వెళుతున్నాం. ఉద్యోగాలు రావాలంటే కంపెనీలు రావాలి. ప్రభు త్వంపై నమ్మకం కలగాలి. ప్రతి నాయకుడు తమ తమ ప్రాంతాల్లో కంపెనీల ఏర్పాటుకు కృషి చేసి ఉద్యోగ కల్పనకు సహకరించాలి. పోలవరం పూర్తి అయితే రాష్ట్రం సస్యశామలంగా మారుతుంది. స్కూళ్లు, హాస్టళ్లు, ఆసుపత్రుల పరిశీలనలతో పాటు ప్రజా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందే విధం గా నాయకులు నడుచుకోవాలి. చేసిన మేలును వివరంగా చెప్పుకోవాలి. ప్రజల మన్ననలు పొంద గలిగితే మళ్లీ మళ్లీ గెలుస్తామని తెలిపారు.



**డబుల్ ఇంజన్ సర్కార్ మన అదృష్టం**

**కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత పాలకుల అరాచకం విధ్వంసానికి చలో ఆత్మ కూరు ఘటనే ఉదాహరణ.. అందుకే ఏ ఎన్నికల్లో ఏ రాష్ట్రంలో లేని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు మనల్ని గెలిపించారు. గత ఐదేళ్ల విధ్వంసక పాలనలో ప్రజలు ఎలా ఇబ్బంది పడ్డారో మనం చూశాం. ప్రజలు సుపరిపాలనను కోరుకుంటున్నా రు.. సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. వారికి అనుగుణంగా వారి ఆశలు, ఆశయాలను అర్థం చేసు కుని మనం ముందుకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం మన అదృష్టం. ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలి. ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా మన నాయకుడు ముందుకు వెళు తున్నారు. ఆయ ఆలోచనలకు అనుగుణంగా పేదరికం లేని సమసమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ పనిచేయా లి. గత పాలకులు అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదావరిలో ముంచారు. లేకుంటే ఈపాటికి పోలవ రం పూర్తి అయ్యేది అవకాశం ఉన్నా.. జగన్‌రెడ్డి నాశనం చేశాడే కాని పూర్తి చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వానికి కేంద్రం సహకారం అందిస్తుంది. 2027 లోపు పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా ముందు కు వెళుతున్నాం. అమరావతిని పూర్తి చేస్తాం. రైల్వే జోన్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి గత పాలకులు నోరెత్తిన పాపాన పోలేదు. 22 మంది ఎంపీలు ఉండి చేసింది ఏమీ లేదు. నేడు కేంద్ర నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి రాష్ట్రానిభివృద్ధికి సీఎం చంద్రబా బు కృషి చేస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రం దేశంలో నెంబర్ 1గా ఉండేలా తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచేలా ప్రతి నాయ కుడు పనిచేయాలి. పీ4తో పేద రిక నిర్మూలన కోసం కృషి చేయాలి




**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందాం**

**ఎమ్మెల్యే బెందాళం అశోక్**

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మన రాష్ట్రం బాగుపడుతుందని.. ప్రజలు నమ్మి గత అరాచక ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కి భారీ మెజార్టీతో మన కు పట్టం కట్టారు. గత ప్రభుత్వంలో బయటకు రావా లంటే బయపడే పరిస్థితి. పోలీసుల పర్మిషన్ తీసుకు నే పరిస్థితి.. అటువంటి దుర్మార్గ పరిస్థితి నుంచి నేడు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. గత పాలకు లకు మహిళలు అంటే గౌరవం లేదు.. చివరకు మన అధినేతను చంద్రబాబు కూడా ఏడిపించారు. అటు వంటి నీచులకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పా రు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబె ట్టుకోవాలి. ప్రజల కోసం మనం చేస్తున్న పనులను వారికి తెలియజెప్పాలి. 2019లో చేసిన పనిని చెప్పు కోలేక దుర్మార్గులకు అధికారం దక్కింది. నేడు సోషల్ మీడియా ద్వారా ప్రతి విషయం సులభంగా ప్రజలకు చేరుతుంది. అలాగే డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు జరు గుతున్న మంచిని వివరించి ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని ..దుర్మార్గులను దూరం పెట్టాలని కోరాలి.

# కేంద్ర సాహిత్య యువ పురస్కారం అందుకున్న

# ప్రసాద్ సూరికి సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): "మైరావణ" నవలకు ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం అందుకున్న యువ రచయిత ప్రసాద్ సూరికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. విశాఖ జిల్లా రాంబిల్లి మండలం వాడరాంబిల్లిలో పేద మత్స్యకార కుటుంబంలో పుట్టి తెలుగుసాహిత్యంపై మక్కువతో అద్భుతమైన రచనలు చేస్తున్న ప్రసాద్ సూరి రెండో నవలకే ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం రావడం ఆనందదాయకమన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్ సూరి (సూరాడ ప్రసాద్)కి అభినందనలు తెలుపుతూ.. సముద్రపు లోతుచూసే మత్స్యకారులకు మనిషి జీవితపు ఎత్తుపల్లాలు చూడడం కష్టమేమీ కాదని నిరూపించిన ప్రసాద్ సూరి రానున్న రోజుల్లో మరిన్ని సాహిత్యపు శిఖరాలు తాకాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి, తను జన్మించిన జాతికి ఎనలేని ప్రతిష్ట తెచ్చిపెట్టిన ప్రసాద్ సూరికి మరొక్కమారు శుభాభినందనలు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### యువతకు స్ఫూర్తిగా నిలిచారు: లోకేష్

కేంద్ర సాహిత్య యువపురస్కారం అందుకున్న యువ రచయిత సూరాడ ప్రసాద్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. విశాఖ జిల్లా రాంబిల్లి మండలం మత్స్యకార గ్రామం వాడరాంబిల్లికి చెందిన రచయిత ప్రసాద్ యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. తెలుగు సాహిత్యంపై మక్కువతో అద్భుతమైన రచనలు రాశారని, తన రెండో నవలకే ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం ప్రశంసనీయమని కొనియాడారు. మత్స్యకార గ్రామం నుంచి ఎదిగిన ప్రసాద్ తన నవలా రచనలతో యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### ప్రైవేటు నుంచి ప్రభుత్వ బడికి..

# ఒకే రోజు 32 మంది విద్యార్థులు

### *విద్యావ్యవస్థలో సంస్కరణల ఫలితం: మంత్రి నారా లోకేష్ అభినందనలు*



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత విద్యారంగంలో సంస్కరణలతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల్లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అలాంటి సంఘటన తాజాగా విశాఖ జిల్లా నక్కపల్లి మండలం దేవవరంలో చోటు చేసుకుంది. ఒకేరోజు 32 మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠ శాలకు మారారు. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక విద్య శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేప ట్టారు. ఆ క్రమంలో గత ప్రభుత్వంలో గాడి తప్పిన విద్యా రంగంలో సమూల మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారు. గత నెలలో విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదవిన విద్యార్థులు మంచి ర్యాంకులు పొందారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. మరోవైపు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా తల్లికి వందనం కింద వారి ఖాతాల్లో రూ.15 వేలు సైతం ప్రభుత్వం వేస్తోంది. విద్యా రంగంలో సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరుస్తున్నారు.

విద్యా రంగంలో మార్పు మొదలైంది: లోకేష్

ఈ ఘటనపై విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రభుత్వ విద్యారంగంలో మార్పు మొదలైంది. విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన కోసం ఏడాది కాలంగా నేను చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. నక్కపల్లి మండలం దేవవరంలో ఒకేరోజు 32 మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాలకు మారడం హర్షణీయం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం తాను చేస్తున్న కృషిలో భాగస్వాములుగా నిలుస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, తలిదండ్రులకు మనస్ఫూర్తిగా అభినందనలు అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# 40 ఏళ్ల పసుపు రైతు కల సాకారం

**- కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

**- జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం**

నిజామాబాద్ (చైతన్యరథం): నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన వినాయక్ నగర్లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పసుపు పంటకు నిజామాబాద్ రాజధానిలాంటిదని చెప్పారు. "నా చేతుల మీదుగా పసుపుబోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణకు పసుపు బోర్డు కోసం భాజపా ఎంపీలు ఎంతో పోరాడారు. దీంతో తెలంగాణకు పసుపుబోర్డు ఇవ్వడమే కాదు.. దానికి చైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించాం. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. పసుపు ఒక దివ్య ఔషధం. యాంటీ వైరల్, యాటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్గా పని చేస్తుంది. పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్.. రాష్ట్ర మంత్రు లు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఎంపీలు అరవింద్, కె.లక్ష్మణ్, పసుపు బోర్డు ఛైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు పుస్తకాల పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం సుపరిపాలన తొలి అడుగు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యాలయంలో సీఎం చంద్రబాబు సూపరిపాలనలో తొలి అడుగు, ఏడాది పాలనపై సమీక్ష సందర్భంగా వాటిని అందజేశారు.

టీడీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి సత్య మాదాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించి ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్ర అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని దేశంలోకెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చి తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం మరిన్ని పథకాలతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిరంతరం శ్రమిం చేందుకు మా మంచి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుపరి పాలన ఆకాంక్షల నుంచి అభివృద్ధి దిశగా నెంబర్ వన్ అభివృద్ధి, సంక్షేమంతో సీఎం చంద్ర బాబు పరిపాలన సాగిస్తున్నారు. ఇది సుపరిపాలనలో తొలి అడుగు అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టా నిర్మల పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మకు బంగారు బోనం

- **ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ**
- **హైదరాబాద్ నుంచి వచ్చి సమర్పణ**
- **పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గ అమ్మవారిని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ వారి ఆధ్వర్యంలో విజ యవాడ కనకదుర్గ అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించే ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగారు బోనం అందుకున్నారు. 500 మంది కళాకారులు విచిత్ర వేషాలు, పోతురాజులు డప్పులు, కోలాటాలతో బ్రాహ్మణ విధి నుంచి ఘాట్ రోడ్డు మీదుగా బంగారు బోనం దుర్గమ్మ చెంతకు చేరుకుంది. హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ సభ్యులు కొండపై దుర్గమ్మ వారికి బంగారు బోనం సమర్పించారు. ఏపీ కళారూపాలైన చిన్నారుల నెమలి నృత్యం, కరగం నృత్యం, తప్పెట్లు, కోలాటం, సంప్రదాయ భజన కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలు పాడిపంటలతో, సుఖశాంతులతో, అభివృద్ధి పథంలో దూసుకువెళ్లాలని బంగారు బోనం సమర్పించిన కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. తెలంగాణ నుంచి వచ్చిన కమిటీ సభ్యులకు, భక్తులకు ఏర్పాట్లు చేసిన ఆలయ ఈఓ వి.కె.శీనానాయక్‌ను అభినందించారు. ఏర్పాట్లపై మంత్రి ఆనంపై ప్రశంసలు వర్షం కురిపించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు




- కూటమి విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం
- సమర్థుడైన నేత వల్లే బయటపడ్డాం
- మంత్రులు పయ్యావుల, కొల్లు రవీంద్ర, నిమ్మల

మంగళగిరి(చైతన్యరథం): ప్రజలకు మనం చేస్తున్న మంచిని తెలిపి సుపరిపాలన కొనసాగేలా కృషి చేయాలని మంత్రులు పయ్యావుల, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో వారు ప్రసంగించారు. ముందుగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాజకీయ నాయకుడు అంటే ప్రజలతో, ప్రజల మధ్య ఉండాలి. ప్రజా సేవకోసం పనిచేయాలి. గత పాలకులు ప్రజాసేవను విస్మరించి ఆర్థిక దోపిడీ, ఆర్థిక విధ్వంసానికి పాల్పడ్డారు. రాష్ట్రాన్ని అపుల ఊబిలోకి నెట్టారు. సమర్థుడైన నేత ముఖ్యమంత్రిగా నేడు ఉన్నారు కాబట్టే ఆరు నెలల్లో గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం నుంచి బయట పడగలిగామని వివరించారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ఆర్థిక శాఖపై నిత్యం చంద్రబాబు దృష్టి పెట్టి సమీక్షలు నిర్వహించారు. గత పాలకులు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పు పెట్టిపోయారు. 95కు పైగా కేంద్ర పథకాలను ఆపేశారు.. కేంద్ర నిధులను దారి మళ్లించారు. ఆ డబ్బులు రూ.14,479 కోట్లు మేము చెల్లించి మళ్లీ 75 కేంద్ర పథకాలను పున:ప్రారంభించాం. ఉద్యోగుల బకాయిలను కూడా వాడుకుంటే.. మేము అధికారంలోకి వచ్చాక రూ.10,925 కోట్లు చెల్లించాం, వర్క్ బిల్లులు చెల్లించకుండా పోతే మేము వచ్చాక రూ.14,810 కోట్లు చెల్లించాం. ఇలా జగన్‌రెడ్డి పెట్టిపోయిన బకాయిలు ఎన్నో నేడు చెల్లించాం. కేసుల కోసం జగన్ ఢిల్లీ పర్యటనలు చేశారు తప్ప.. 22 మంది ఎంపీలను పెట్టుకుని నాడు జగన్‌రెడ్డి రాష్ట్రం కోసం చేసిన మేలు ఒక్కటీ లేదు. నేడు చంద్రబాబు ఢిల్లీ వెళితే రాష్ట్రానికి జరుగుతున్న మేలును ప్రజలే గమనిస్తున్నారు. నాడు పల్లెల అభివృద్ధికి వాడే నిధులను కూడా జగన్‌రెడ్డి ఇవ్వకుండా.. పల్లెలను అంధకారంలోకి నెట్టాడు. నేడు తాము దాదాపు రూ.3,499 కోట్లు ఇచ్చాం. నాడు జగన్‌రెడ్డి ఒకే సారి పింఛన్ ఇస్తానని ఇవ్వకుండా అవ్వా తాతలను మోసం చేస్తే.. మేము ఇచ్చిన మాట ప్రకారం వెయ్యి పెంచి ఇస్తున్నాం. తల్లికి వందనం ఇచ్చాం. గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి మెగా డీఎస్సీ మాటే అనలేదు. మా అధినేత అధికారం చెప్పట్టిన వెంటనే మొదటి సంతకం దానిపైనే చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. నేడు రాష్ట్ర ప్రజలు గుంతలు లేని రోడ్లపై ప్రయాణం చేస్తున్నారు. పేదల కోసం మళ్లీ అన్న క్యాంటీన్లు ఓపెన్ చేశారు. నాడు జగన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు చేసి రైతులు డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొడితే.. మేము అధికారంలోకి వచ్చాక ఆ బకాయిలు చెల్లించాం. నేడు 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ అవుతున్నాయి. పొగాకు, మామిడి, కోకోలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నాం. నాడు గ్రామాలు అంధకారంలో మగ్గితే నేడు గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నిండుకున్నాయి. అమరావతి, పోలవరాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తి కారిడర్ల అభివృద్ధితో పాటు. రైల్వే అభివృద్ధికి, నేషనల్ హైవేల అభివృద్ధికి, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తీసు కురాగలిగాం. జగన్ ఏమీ చేయలేదని చెప్పడానికి హంద్రీనీవే ఉదాహరణ.. జగన్‌రెడ్డి పాలనలో ఒక గంప మట్టిని కూడా తీయలేదు.. నేడు కూటమి అధికారం చేపట్టిన సంవత్సరకాలంలోనే హంద్రీనీవా పనులు దాదాపు 60 శాతం పూర్తి అయ్యాయని వివరించారు.

## రాజకీయం అంటే ప్రజాసేవ

◆ మంత్రి నిమ్మల రామానాయుడు




సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతంతో మన పార్టీ నడుస్తోంది. రాజకీయం అంటే పదవులు కాదు ప్రజలకు సేవ చేయడమని మన అధినేత చంద్రబాబు సూచించిన సిద్ధాంతంలో మనం దరం నడవాలి. సంస్థాగత నిర్మాణంతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు చేరువ కావాలి. క్లస్టర్ యూనిట్ గ్రామ కమిటీల ద్వారా కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు చేయాలి. దీంతో సులభంగా ప్రభుత్వ విధానాలు ప్రజల చేరువవుతాయి. అంతేకాకుండా పార్టీ విధానాలు స్పష్టంగా కిందవరకు చేరుతాయి. అర్హులందరికీ సంక్షేమం అందుతుంది. అలాగే ప్రభుత్వం చేస్తున్న మేలు ప్రజలు తెలియజేయవచ్చు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచవచ్చు. ప్రజల సమస్యలు తెలుసుకోవచ్చు. పార్టీ నిర్ణయాలు, ప్రభుత్వ నిర్ణయాలు ఏదైనా త్వరగా గ్రౌండ్ లెవల్‌కు చేరేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నా నియోజకవర్గంలో నేను ఈ విధానంతో ప్రజలకు అత్యంత చేరువకాగలిగాను.. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు కూడా అవకాశం కలుగుతుంది. 60 ఓటర్లకు ఒక బూత్ కన్వీనర్ నిబద్ధతతో పనిచేయడం ద్వారా సంక్షేమ పథకమైనా.. సమస్యలు ఉన్నా.. ప్రజలకు పథకాలు అందజేయడానికి..వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాడనికి ఎంతో సులభంగా ఉంటుంది. పార్టీ బలోపేతంతో పాటు.. ప్రజలకు మేలు చేసేలా ప్రతి కార్యకర్త నాయకుడు ముందుకు నడవాలి. ప్రజల గుండెల్లో ఉంటేనే రాజకీయాల్లో మనగలమని పేర్కొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

### ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



2024 ఎన్నికల్లో మనం సాధించిన విజయం పార్టీ కార్యకర్తల కష్టం అని సగర్వంగా చెప్పగలను. తోట చంద్రయ్య లాంటి కార్యకర్తల ప్రాణత్యాగాల వలనే మనం గెలిచాం. ఈ విజయాన్ని ఇలాగే కొనసాగించాలంటే.. కార్యకర్తలను కాపాడుకోవాలి. మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. ఫేక్ హామీలతో నాడు అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి దుర్మార్గమైన పాలన సాగించాడు. టీడీపీ నేతలను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. తప్పుడు కేసులు, అరెస్టులతో వేధించారు. వాటన్నింటిని ఎదుర్కొని అఖండ విజయంతో అధికారంలోకి వచ్చాం. అమరావతి, పోలవరం పనులను మన అధినేత చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు. తల్లికి వందనం సాధ్యం కాదు అన్నప్పటికీ చేసి చూపించిన ఘనత మనకే సాధ్యమైంది. యోగాంధ్ర ప్రతిష్టాత్మ కంగా తీసుకుని 27 ప్రపంచ రికార్డులు సాధించి ప్రపంచ పటం పై రాష్ట్రాన్ని సగర్వంగా నిలిపాం. 2029 ఎన్నికలలో గెలవడమే కాదు.. మూడు నాలుగు దశాబ్దాల పాటు పార్టీ అధికారంలో ఉండేలా ప్రజల్లోకి వెళ్లాలి. ప్రపంచంలో ఎక్కడ లేని పార్టీ వ్యవస్థ మన పార్టీకి మాత్రమే ఉంది. కోటి సభ్యత్వాలతో దేశంలోనే ఏ పార్టీకి లేని ఘనత సాధించాం. మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షే మం ప్రజల వద్దకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు మాటలు స్ఫూర్తి నింపాయి

- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



నాడు జన్మభూమి కార్యక్రమం పెట్టినప్పుడు చంద్ర బాబు మాటలు నాకు ఏంతో స్ఫూర్తినిచ్చాయి. ఆయన మాటలు ఆదర్శంగా తీసుకొని.. పుట్టిన ఊరికి, పుట్టిన గడ్డకు ఏదైనా చేయాలని నేను రాజకీయాల్లోకి వచ్చాను. నాకు ప్రజలు ఇచ్చిన అవకాశం ప్రజా సేవకోసమే కృషి చేస్తా. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిత్యం శ్రమిస్తా.. విజనరీ లీడర్ చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం, తెలుగు ప్రజలు ప్రపంచ పటంలో మేటిగా ఉండేందు నావంతు నేను పనిచేస్తా. ప్రజా శ్రేయస్సే పరమావధిగా ప్రజలే మెచ్చుకునేలా నాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటా.

# పౌరసేవలకు ర్యాంకింగ్స్

## అర్బన్ లోకల్ బాడీలతో ఎంపిక - సీఎం చంద్రబాబు అభినందన - మొదటి స్థానంలో విశాఖపట్నం

అమరావతి(చైతన్యరథం): పౌరసేవలను మరింత ప్రభావ వంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు సేవా-స్థాయి ఫలితాలను కొలిచే ఒక సరికొత్త వ్యవస్థను అమలులోకి తెచ్చింది. రాష్ట్రవ్యాప్తం గా ఉన్న అర్బన్ లోకల్ బాడీలు (యూఎల్బీలు) తొలుత కనీసం 10 వేర్వేరు సేవా ప్రమాణాల ఆధారంగా ర్యాంకింగ్ ఇస్తాయి. ఆ ఫలితాల ఆధారంగా పనులు రూపొందిస్తారు. యూఎల్బీలలో సేవ లు అందించడం నిర్ణీత కాలపరిమితుల ప్రకారం నెరవేరేలా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ కొత్త వ్యవస్థను రూపొందించారు. పౌరుల ఆకాంక్ష లను నెరవేర్చడానికి, పట్టణ సమస్యలను పరిష్కరించడంలో మొట్ట మొదటిసారిగా కేంద్రీకృత విధానాన్ని ఎంఏయూడీ శాఖ అవలం బిస్తోంది.




**ప్రధాన సేవా-స్థాయి సూచికలు**

యూఎల్బీలలో ప్రధాన సేవా-స్థాయి సూచికలలో ఇంటింటికీ నీటి కనెక్షన్ల ద్వారా తాగునీటి సరఫరా, ఇంటింటికీ చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, పాత వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి, వర్షపు నీటి కాలువల నిర్మాణం, పక్కా రోడ్లు, (ఎల్ఈడీ) స్ట్రీట్ లైటింగ్, పట్టణ (మహిళా) స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదాయం కలిగించే కార్యకలాపాలు, మున్సిపల్, రెవెన్యూ శాఖ ఉన్నాయి. పట్టణ సేవల సామర్థ్యాన్ని నిర్ధారించడంతో పాటు ఈ సరికొత్త వ్యవస్థ ఉత్తమ ఫలితాలను సాధించడానికి, సరైన వనరు ల వినియోగానికి తోడ్పడుతుంది.

**సీఎం చంద్రబాబు అభినందన**

ఈ కొత్త ర్యాంకింగ్ విధానాన్ని అభినందించిన ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు సేవా-స్థాయి సూచికల గురించి ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ కార్పొ రేషన్ల కార్పొరేటర్లతో పాటు మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లకు పూర్తి అవగాహన కల్పించాలని ఎంఏ యూడీ శాఖ అధికారులను ఆదేశించారు. యూఎల్బీలలోని ఎన్నికైన ప్రతి నిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు ఈ దిశగా పని చేసి సేవా-స్థాయి సూచికలకు అనుగుణంగా ఉన్న పనులు మాత్రమే చేపట్టేలా చూడాలని కోరారు. ఎంఏయూడీ శాఖ ముఖ్య కార్యదర్శి నిర్ణయించిన కాలపరిమితులను ప్రశంసిస్తూ ప్రతిపాదిత పనులన్నీ నిర్ణీత కాలపరిమితుల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఏయూడీ శాఖ ఇప్పటి సేవలు, అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించడానికి రియల్-టైమ్ డాష్ బోర్డ్‌ను అభివృ ద్ధి చేస్తోంది. ఎంఏయూడీ శాఖ రంగాల వారీ సేవల ఆధారంగా మొదటి దశ ర్యాంకింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర సగటు ర్యాంకింగ్ (100 స్కేలులో) 66.3 శాతంగా ఉండగా విశాఖ పట్నం జిల్లా 74.4 శాతంతో అగ్రస్థానంలో నిలిచింది, తరువాత ఎన్టీఆర్ 72.6 శాతంతో ఉంది. తిరుపతి (66.2 శాతం), గుంటూరు (64.9 శాతం), తూర్పు గోదావరి (64 శాతం), అనంతపురం (62 శాతం), వైఎస్ఆర్ కడప (61.7 శాతం), పల్నాడు (61.4 శాతం), అన్నమయ్య (60.4 శాతం) మరియు కర్నూలు (60.3 శాతం) సేవా-స్థాయి ర్యాంకింగ్‌లలో ఇతర టాప్ పర్ఫార్మర్లుగా నిలిచాయి. అనకాపల్లి జిల్లా 51.8 శాతం స్కోర్‌తో చార్ట్‌లో అట్టడుగున ఉంది.

## ఉత్తర కోస్తా, యానాంలో వర్ష సూచనలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రాబోయే మూడురోజులు వాతావరణ పరిస్థితులను అమరావతి వాతావరణ కేంద్రం వెల్ల డించింది. దక్షిణ రాజస్థాన్, ఉత్తర గుజరాత్ మీదుగా ఉపరితల ఆవర్తనం నుంచి వాయువ్య బంగాళాఖాతం వరకు తూర్పు-పశ్చిమ ద్రోణి కొనసాగనుంది. మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్ గఢ్, ఉత్తర ఒడిశా మీదుగా అల్పపీడన ప్రాంతంతో సంబంధం ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు ఈ ద్రోణి కొనసాగనుంది. సగటు సముద్ర మట్టానికి 31 నుంచి 5.8 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఎత్తుకు వెళ్లేకొలది దక్షిణ దిశగా ద్రోణి వంగి ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో పశ్చిమ గాలులు వీయనున్నాయి. ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు ఒకట్రెండుచోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ముగిసిన డ్రోన్ టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కర్నూలు(చైతన్యరథం): డ్రోన టెక్నాలజీలో రాబోయే కాలంలో జరిగే మార్పులకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిలో ప్రగతి సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం జగన్నాథగట్టు ట్రిపుల్ ఐటీ డీఎంలో క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులకు డ్రోన టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థాపించబోతున్న డ్రోన హబ్‌కు అనుగుణంగా డ్రోన టెక్నాలజీలో విద్యార్థులను ఉద్యోగా నికి సిద్ధం చేసేలా అధ్యాపకులు శిక్షణ ఇస్తామన్నారు. పద్మావతి మాట్లాడుతూ డ్రోన టెక్నాలజీ దాల్చిన డ్రీమ్ టెక్నాలజీ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణనాయక్, శ్రీహరిపత్రి, ప్రిన్సిపాల్ కే.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు మార్గదర్శకాలు

- జూలై మొదటి వారం నుంచి ప్రారంభం
- ఖరీఫ్‌లో 25 సీజన్ పంటల నమోదు
- ప్రతి రైతు భాగస్వామ్యం కీలకం
- వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు



అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించి చేబట్ట బోయే ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వేకు సంబంధించి విధి విధానాలను, మార్గదర్శకాలను వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు తెలిపారు. జూలై మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే ఖరీఫ్ 25 సీజన్ పంటల నమోదును డిజిటల్ విధానంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఐసి (జాతీయ ఇన్ఫర్మేటిక్స్ కేంద్రం) సంస్థ సాంకేతిక మద్దతుతో పూర్తిగా డిజిటల్ విధానంలో మరింత ఖచ్చితంగా, పార దర్శ కంగా ఉండేలా పంటల నమోదును నిర్వహించనున్నారు. ఈ డిజిటల్ విధానంలో సాగుకు యోగ్యం కాని వ్యవసాయేతర భూములు మరియు ప్రభుత్వ భూములను వివరాలను తొలగించి కేవలం సాగుకు అనుకూలమైన భూముల వివరాలను మాత్రమే ఎన్ఐసీ డిజిటల్ క్రాప్ సర్వేకు అనుసంధానించటం జరిగింది. ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ-పంట - డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సాగు భూములలో పంటల స్థితిగతులపై ఖచ్చితమైన డేటా సేకరించడం, రైతుల సంక్షేమ పథకాల అమలుకు దోహదపడే ఈ పంట డిజిటల్ పంటల నమోదు సాగు వివరాలను మరింత సమర్థవంతంగా చేయడం ముఖ్యఉద్దేశమని తెలిపారు.

**ఈ పంట సర్వే లక్ష్యాలు**

100 శాతం పంటల నమోదుతో వ్యవసాయ పంటల సాగు పరిపూర్ణ సమాచార డేటా సేకరించ డం, రైతుల ఈకేవైసీ పూర్తి చేసి ఆధార్, మొబైల్ డేటాను అప్‌డేట్ చేయడం, భూమి హక్కుల ఆధారంగా (వెబ్‌ల్యాండ్/ఆర్వోఎఫ్ఆర్) ఖచ్చితమైన భూమి వివరాలు నమోదు చేయడం, సాగు/సాగు లో లేని భూముల వర్గీకరణ (విత్తిన పంట విస్తీ ర్ణం, బీడు, ఆక్వా సాగు, వ్యవసాయేతర అంశాలు) వివరాలు సేకరించడం ఈ పంట సర్వే లక్ష్యాలు.

**డిజిటల్ పంటల సర్వే ముఖ్యాంశాలు**

బహువార్షిక పంటల నమోదు: గత సంవత్సరం నమోదు చేసిన అరటి, కొబ్బరి, మామిడి వంటి బహు వార్షిక ఉద్యాన పంటలను ఈ ఏడాదికి కూడా నమోదు చేయడానికి తాజాగా జియో ఫెన్సింగ్‌తో ఫీల్డ్ సర్వే చేసి ఫోటో తీయాలి. ఈ నూతన డిజిటల్ పంట నమోదులో పొలం గట్ల మీద ఉన్న చెట్లు, సాగు చేసిన పంటను కూడా మొదటిసారిగా అమలులోకి తీసుకుని రావడం జరిగింది.

- భూముల అనుమతి ఆధారాలు: వెబ్‌ల్యాండ్ భూమి పోర్టల్/ అటవీ భూమి రిజిస్టర్ పోర్టల్ ఆధారంగా భూముల అనుమతులు పరిశీలించాలి. ప్రభుత్వ భూములు, లీజు భూములు, ఇతర అభ్యంతరకర స్థలాల్లో సాగు చేసి ఉంటే ప్రత్యేక పరిశీలన జరగాలి.

- పంట స్థితి వర్గీకరణ: సర్వేలోని భూములను పంట సాగుతో ఉన్నవిగా లేదా లేనివిగా వర్గీకరిస్తారు. ఈ పంటతో ఉన్న భూమి / పంటలేని భూమి /ఆక్వాసాగు/ వ్యవసాయేతర/సాగులో లేని బీడుగా వర్గీకరిస్తారు.

-చిన్న కమతపు భూముల పరిశీలన: 0.25 ఎకరాల కంటే తక్కువ భూముల్లో పంట ఉనికి నిర్ధారణ తప్పనిసరి. పంట ఉన్నా లేకపోయినా భూ కమతాలకు జియో ట్యాగ్ చేసిన ఫోటో తప్పనిసరి అన్న విషయం గుర్తుంచుకోవాలి.

**సర్వే పరిశీలన, ఆమోదం తెలిపే అధికారులు**

వ్యవసాయ పంటలు అయితే మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన పంటలు అయితే ఉద్యాన అధికారి, ఇతర ప్రభుత్వ/ వ్యవసాయం కాని భూములు అయితే తహసీల్దారు పరిశీలిస్తారు. వీరిచే తిరస్కరణకు గురై తిరిగి క్షేత్ర స్థాయి సిబ్బందిచే రీసర్వే చేసిన వాటి వివరాలపై సమీక్ష, ఆమోదం కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు లేదా జిల్లా ఉద్యాన అధికారులకు పంపిస్తారు. సచివాలయాల పునర్విభజనకు అనుగుణంగా మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రెవెన్యూ గ్రామానికి మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది.

**రైతులకు సూచనలు**

వ్యవసాయ దారుల సాగు సమాచార డేటా తప్పనిసరి. ఆధార్ నెంబరు, మొబైల్ నెంబరు ఖచ్చితంగా నమోదు చేయాలి. తమ సాగు భూములకు సంబంధించిన పంటలు తప్పనిసరిగా 100 శాతం నమోదు చేయించుకోవాలి. ఏవైనా సమస్యలు/ సందే హాలుంటే స్థానిక రైతు సేవాకేంద్రం, మండల వ్యవసాయ/ఉద్యాన అధికారి, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలి.

**ప్రతి రైతు భాగస్వామ్యం కీలకం**

చివరగా ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ డిజిటల్ పంటల సర్వే ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి సంబంధించిన అన్ని ముఖ్యమైన వివరాలను సులభంగా గుర్తించి రైతులకు నేరుగా ప్రయోజనాలు అందే విధంగా ప్రభుత్వ పాలనను ప్రభావవంతంగా అమలు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి రైతు భాగస్వామ్యం కీలకం అని తెలిపారు. రైతులు వెంటనే తమ పంటల వివరాలు సాగు చేసిన పంట రకంతో సహా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈకేవైసీ తప్పనిసరి కాదని తెలుపుతూ వ్యవసాయదారుల డేటా సమాచారం ఖచ్చితంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు తప్పుగా పంటల సాగు విస్తీర్ణం, పంట సాగు రకం నమోదు, 100 శాతం పంట సర్వే నమోదు చేయకపోవడం వంటివి చేస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసు కుంటామని తెలిపారు. అన్ని స్థాయిలలో పర్యవేక్షణ ఉండాలని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.





## నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా

వింజమూరు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారధ్యంలో సోమవారం వింజమూర లోని నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పలు కంపెనీల వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. నమోదు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు.

### చంద్రబాబుతోనే రాష్ట్రానికి మేలు

**ఎమ్మెల్యే బెందాళం అశోక్**

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మన రాష్ట్రం బాగుపడుతుందనిఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ప్రజలు నమ్మి గత అరాచక ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కి భారీ మెజార్టీతో మనకు పట్టం కట్టారన్నారు. గత ప్రభుత్వంలో బయటకు రావాలంటే భయపడే పరిస్థితి. పోలీసుల పర్మిషన్ తీసుకునే పరిస్థితి ఉండేదన్నారు. అటువంటి దుర్మార్గ పరిస్థితి నుండి నేడు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. గత పాలకులకు మహిళలు అంటే గౌరవం లేదన్నారు. చివరకు మన అధినేతను చంద్రబాబు కూడా ఏడిపించారు అటువంటి నీచులకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

### నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. ప్రజలకోసం మనం చేస్తున్న పనులను వారికి తెలియజెప్పాలి. 2019 లో చెసిన పనిని చెప్పుకోలేక దుర్మార్గులకు అధికారం దక్కింది. నేడు సోషల్ మీడియా ద్వారా ప్రతి విషయం సులభంగా ప్రజలకు చేరుతుంది. అలాగే డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు జరుగుతున్న మంచిని వివరించి ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని.. దుర్మార్గులను దూరం పెట్టాలని కోరాలి.

### ఓడిపోతానని భయపెట్టారు

**ఎంపీ బైరెడ్డి శబరి**

నంద్యాలలో నేను ఓడిపోతానని భయపెట్టారని ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. అయితే అధినేత చంద్రబాబు నాయుడు నిన్ను నేను గెలిపిస్తానని నాకు భరోసా ఇచ్చి భారీ విజయంతో నన్ను గెలిపించారు. చెప్పినట్లే 7 నియోజకవర్గాలో విజయం సాధించాం. గత అరాచక పాలనలో నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టారు. అయినా అదరలేదు, బెదరలేదు. ఎంపీగా గెలిచాక చంద్రబాబు నాకు చెప్పిన మాట.. నువ్వు ఎంపీగా పనిచేయొద్దు కార్యకర్తగా పనిచేయమన్నారు.. నేను అలాగే ఒక కార్యకర్తగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తున్నాను. డాక్టర్‌కు హ్యూమన్ టచ్ ఎంత ముఖ్యమో రాజకీయనాయకుడికి కూడా మానవతా స్పర్శ అంతే అవసరమని యువనేత లోకేష్ తెలియజేశారన్నారు.

### కేసులు పెట్టినా భయపడలేదు

నాపై నాడు కేసులు పెట్టినా భయపడలేదు.. గత అరాచక పాలకులకు ఎదురెళ్లి నిలబడ్డాను. ప్రజా శ్రేయస్సుకోసం పనిచేశాను.. ప్రజలు ఇచ్చిన గెలుపును వారి గెలుపుగా భావించి ప్రజలతో ఉంటూ నిత్యం వారి సమస్యల పరిస్కారానికి పనిచేస్తున్న. మొదటి నుండి టీడీపీ మహిళలకు పెద్దపీట వేస్తుంది. మహిళా సంక్షేమానికి కృషి చేస్తుంది. దీనికి మా పార్లమెంట్ లో ఫాతిమా భి ఉదాహరణ. ఆమె తీసుకున్న అవార్డులే నిదర్శనం. మహిళా శ్రేయస్సు, సంక్షేమం కోసం ఆది నుండే మన చంద్రన్న ప్రత్యేక దృష్టిపెట్టారు. మహిళల పురోగతితోనే సమాజ వికాసం సాధ్యమని నమ్మి వారికి పెద్దపీట వేసిన చరిత్ర టీడీపీదే.

### సీఎం చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి..

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

నాడు జన్మభూమి కార్యక్రమం పెట్టినప్పుడు చంద్రబాబు మాటలు నాకు ఏంతో స్ఫూర్తినిచ్చాయి. ఆయన మాటలు ఆదర్శంగా తీసుకొని.. పుట్టిన ఊరికి, పుట్టిన గడ్డకు ఏదైనా చేయాలని నేను రాజకీయాల్లోకి వచ్చాను. నాకు ప్రజలు ఇచ్చిన అవకాశం ప్రజా సేవకోసమే కృషి చేస్తా. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిత్యం శ్రమిస్తా.. విజనరీ లీడర్ చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం, తెలుగు ప్రజలు ప్రపంచ పటంలో మేటిగా ఉండేందు నావంతు నేను పనిచేస్తా. ప్రజా శ్రేయస్సే పరమావధిగా ప్రజలే మెచ్చుకునేలా నాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటానని అన్నారు.











# సుపరిపాలనలో తొలిఅడుగును విజయవంతం చేయండి

### టీడీపీ శ్రేణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు



ఏలూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుటుంబ సాధికార సారథి నుంచి ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీ కోరారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఎంపీ సూచించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని "మై టీడీపీ యాప్"లో నమోదు చేయాలని ఎంపీ తెలిపారు. దీని వల్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల పనితీరు పార్టీకి తెలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. నెల రోజుల పాటు విధిగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగస్వాములు కావాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.





'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య















# కేబుల్ రాముకు మాజీమంత్రి దేవినేని పరామర్శ

## మెరుగైన వైద్యం కోసం డాక్టర్లకు విన్నపం

విజయవాడ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల వెంకట రాంబాబు (కేబుల్ రాము) విజయవాడ సెంటినీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం గొల్లపూడి వాస్తవ్యులు యంద్రపాటి రాము పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. రాము కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు.





# ఘనంగా ఉయ్యాల కార్యక్రమం

## పాల్గొన్న హరితమ్మ, టీడీపీ యువ నేతలు నిశ్చల్, మౌర్య రెడ్డి

చిన్నమండెం, (చైతన్యరథం): మండలంలోని చాకిబండ గ్రామానికి చెందిన అస్సాద్, ఉమెరాల కుమార్తెలు ఉయ్యాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ హాజరై చిన్నారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేతలు నిశ్చల్ నాగిరెడ్డి, మౌర్య రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టీడీపీ గ్రామ కమిటీల ఎన్నికలు

పాడేరు, (చైతన్యరథం): పాడేరు నియోజకవర్గంలోని పాడేరు మండల ఎన్నికల పరిశీలకుడు వంతల నాగేశ్వరరావు సమక్షంలో ఆదివారం కుంజేలి, తుంపాడ పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ కమిటీ ఎన్నికల్లో ముఖ్య అతిథిగా




రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లో రమేష్ నాయుడు హాజరు అయ్యారు. కుంజేలి పంచాయతీ గ్రామ కమిటీకి అధ్యక్షుడు ఆర్లబు రవి ప్రధాన కార్యదర్శి పెట్టేలి సింహాచలం, తుంపాడ పంచాయితి గ్రామ కమిటీకి అధ్యక్షులు గా అడప కుమారునాయుడు, ప్రధాన కార్యదర్శికిల్లో చిరంజీవిఏన్నొకొబడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ బొర్రా విజయ రాణి రాణి, క్లస్టర్ ఇంచార్జి దత్తోడి వెంకటరమణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోడా సురేష్ కుమార్ , మండల ఐటీడీపీ ఇంచార్జి కోడా రాజేష్ మరియు రెండు పంచాయతీల ఎంపీపీ , జడ్పీ లు ప్రధాన కార్యదర్సులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## మదనపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలో బీసీ ఐక్యత వేదికలో మదనపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి



సమస్యలు గానీ రేషన్ కార్డులు కానీ పింఛన్ విషయాలు గానీ అన్ని విధాలుగా ఏ ఒక్క సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చార.ు ఏ ఒక్క కార్యక్రమం అయినా అందరికీ అందుబాటులో ఉండి నీకు అన్ని విధాలుగా అండగా ఉంటాం నియోజకవర్గ పరిధిలో బీసీ ఓట్లు 1,66,000 ఉండగా వార తగు చర్యలు అన్ని విధాలుగా తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే మీ మధ్యలో ఉండి మీకు అన్న తమ్ముడిగా అక్క అన్నగా మీ మధ్యలో ఉండి మీకు సేవ చేసే విధంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తల అందరికీ రుణపడి ఉంటానన్నారు.











# స్ఫూర్తిదాయకంగా సీఎం చంద్రబాబు ప్రసంగం

## టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళగిరి రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశం, సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. 2వ తేదీ నుంచి చేపట్టబోతున్న ఇంటింటికీ ప్రచార కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశం అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. ఖచ్చితంగా తాము చేసిన అభివృద్ధి గురించి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఇప్పటికే వైసీపీ నాయకులు అన్ని విధాలుగా దుష్ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏడాది కాలంలో సుపరిపాలన



అందించామన్న సంతృప్తి మాతోపాటు రాష్ట్ర ప్రజల్లో కూడా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉండకూడదన్న ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు రీకాలింగ్ మేనిఫెస్టో వంటి కార్యక్రమాలకు తెర లేపారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నారని ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. రాష్ట్ర బడ్జెట్ లోటులో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. జూలై 2 నుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# సీఎం చంద్రబాబు సారథ్యంలోనే స్వర్ణయుగం

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు విపులంగా వివరించాలన్నారు. నెల రోజులపాటు ప్రతి ప్రజాప్రతినిధి "సుపరిపాలనలో తొలి అడుగుగా ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిబద్ధతతో నిర్వహించి, డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి చేరుకోవాలని దిశానిర్దేశం చేశారని తెలిపారు. సమావేశంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఉత్సాహం కనివినీ ఎరుగనట్లు ఉండగా, రానున్న రోజుల్లో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్ణయించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పునర్వికాస పథకాలు, అభివృద్ధి లక్ష్యాలు, యువత కోసం కొత్త అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారని తెలిపారు. చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వం కింద రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం తీసుకురావడం కోసమే ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేస్తారని తెలిపారు.



# ఉపాధ్యాయ బాంధవుడు మంత్రి లోకేష్

### టీడీపీ నేతల వెల్లడి

ఉదయగిరి, (చైతన్యరథం): పట్టణంలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గేట్టిబోయిన నాగయ్య షేక్ రఫీ వీడ్కోలు కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ మాజీ జెడ్పి చైర్మన్ పి చంచల బాబు యాదవ్, మాజీ ఎమ్మెల్యే మేకపాటి



చంద్రశేఖర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 20 వేల మంది ఉపాధ్యాయుల పోస్టులు భర్తీకి జీవో విడుదల చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర అధికారిమొవ్వ రామలింగం, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ గండిపాలెం చెంచురామయ్య సాగర్ వైస్ చైర్మన్ కే రమణారెడ్డి మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు ఎస్సీ సెల్ కన్వీనర్ నల్లి పోగు రాజా అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సుపరిపాలనలో తొలి అడుగు

### టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో వేమిరెడ్డి దంపతుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అంతా కలిసి పని చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ కలిసి సమన్వయంతో పని చేయాలనీ, ఏడాది కూటమి పాలన విజయాలపై, జులై 2 నుంచి ఇంటింటికి ప్రచారం మొదలు పెడుతున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే క్రమంలో కూటమి భాగస్వాములంతా కలిసి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారని వేమిరెడ్డి దంపతులు వెల్లడించారు.





# డైట్ ఛార్జీల పెంపునకు కృషి

**వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తం**
**హాస్టల్ విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
**బీసీ హాస్టల్ వార్డెన్లతో మంత్రి సవిత**



తాడేపల్లి/ అమరావతి (చైతన్య రథం): హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీల పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి మంత్రి సవిత హామీ ఇచ్చారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్నందుకు మంత్రి సవితను రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైందని, ఇప్పటికే ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిందని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారం, మరిగించి చల్లార్చిన నీరు మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు జలుబు, తలనొప్పి, జ్వరంవంటి లక్షణాలు కనిపిస్తే, తక్షణమే అందుబాటులో ఉన్న వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. డైట్ ఛార్జీల పెంపు విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ హాస్టళ్లకు మాత్రమే కాకుండా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లకు సంబంధించి డైట్ ఛార్జీలపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే డైట్ ఛార్జీల పెంపు విషయమై నిర్ణయం వెలువడే అవకాశముందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగాలు, హెచ్ డబ్ల్యూవోల ఖాళీ పోస్టుల భర్తీ, ఏబీసీ డబ్ల్యూవోల పదోన్నతల అంశాలను కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు కేటాయిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి సవితకు రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్, గౌరవ అధ్యక్షులు దయానంద్ రాజు, రాష్ట్ర అసోయేషిట్ ప్రెసిడెంట్ రాజోలు శ్రీను, సాగర్ బాబు సహా వివిధ జిల్లా అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### కనకదుర్గమ్మ సన్నిధిలో వేమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): బెజవాడ ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ అమ్మవారిని ఆదివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వహకులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం విజయ భాస్కర్ రెడ్డి దుర్గమ్మకు నివేదనలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు అమ్మవారి కృపాకటాక్షాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు వేమిరెడ్డికి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాద వినియోగాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నేతలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించండి

**టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న సునీత, శ్రీరామ్**
**పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్**
**వారి దృష్టికి హంద్రీనీవా, రోడ్లు, ఎంజేపీ పాఠశాల అంశాలు**
**సానుకూలంగా స్పందించిన మంత్రులు**

అనంతపురం, (చైతన్యరథం): రాప్తాడు, ధర్మవరం నియోజకర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంగళగిరి రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో వారు పాల్గొన్నారు. మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ పలువురు మంత్రులను ప్రత్యేకంగా కలిసి తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. నసనకోట ఎంజేపీ గురుకుల



పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కి సంబంధించిన అంశంపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో చర్చించారు. ఇప్పటికే ప్రభుత్వం జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కు అమోదం తెలిపిందని.. అయితే ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ విభాగంలో ఫైల్ పెండింగ్‌లో ఉందన్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి క్లియర్ చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. హంద్రీనీవా లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విషయంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సునీత, శ్రీరామ్ కలిశారు. ప్రస్తుతం లైనింగ్ పనులు చేస్తున్న సందర్భంగా చెరువులకు నీరు విడుదల చేసేలా తూములు ఏర్పాటు చేస్తున్నారని.. కానీ ఇక్కడ ఒక్క అడుగు డయా పైపులు మాత్రమే వేస్తున్నారన్నారు. కానీ దీని వలన నీరు తక్కువగా వచ్చే అవకాశం ఉందని.. అందుకే ఒకటిన్నర అడుగు లేదా 2అడుగుల డయా పైపులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రామానాయుడు హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్.అండ్.బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి అనంతపురం-తగరకుంట రోడ్డుకు సంబంధించిన పనుల గురించి చర్చించారు. ఈ మార్గంలో 25.8కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం 65.10కోట్ల రూపాయలు మంజూరు కాగా వైసీపీ ప్రభుత్వంలో కొంతవరకు మాత్రమే పనులుచేసి పూర్తి చేయకుండా నిలిపివేశారన్నారు. ఈ రోడ్డు సరిగా లేక ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. దీనిపై మంత్రి జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే అధికారులతో చర్చించి పనులు పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో పలు పనులకు సంబంధించి కూడా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మంత్రులకు పలు విజ్ఞప్తులు చేశారు.



# వైసీపీ పాలనలో మోసం.. ఎన్డీయే పాలనలో సంక్షేమం!

**విజయవాడకు వరం.. జి.ఓ నెం.30తో కొండ ప్రాంతాల అభివృద్ధి**
**సుపరిపాలనలో తొలిఅడుగు: ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజృంభించాలి**
**పెన్షన్ల పెంపు, తల్లివందనం, ఉచిత బస్సు ప్రయాణం.. గడపగడపకు మంచి భరోసా**
**ఇదే నిజమైన మార్పు.. డబ్బు లేకున్నా సంక్షేమం నిలిపే నాయకత్వం**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమైన తర్వాత ప్రతి ఇంటికీ సంక్షేమం చేర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని, గత వైఎస్సార్సీపీ పాలనతో పోలిస్తే ఇది ప్రజలకు పెద్ద వరంగా నిలుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని షా జహూర్ ముసాఫిర్ ఖానాలో జరిగిన టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు.సభ ప్రారంభానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎంపీ శివనాథ్, రాష్ట్రంలోని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల ఆత్మవిశ్వాసాన్ని గణనీయంగా పెంచుతున్నాయని అన్నారు. "వైఎస్సార్సీపీ పాలనలో ఇంటింటి మోసం చక్కెర్లు కొట్టింది. కానీ ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతీ ఇంటికీ మేలు చేర్చే పథకాలు అమలవుతున్నాయి," అని స్పష్టం చేశారు. పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడం, అన్న క్యాంటీన్ల ప్రారంభం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులకు 'తల్లివందనం' కింద రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం వంటి పథకాలు తమ ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తున్నాయని వివరించారు.ఇంకా, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రాబోతోందని, ఆటోడ్రైవర్ల ఖాతాల్లో ఆగస్టు 14 నాటికి రూ.15,000 జమ చేస్తామని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు 'తల్లివందనం' కింద ఇచ్చిన రూ.15,000 వల్ల తల్లిదండ్రుల ముఖాల్లో వెలుగు కనిపించిందని పేర్కొన్నారు.

రాష్ట్రం ప్రస్తుతం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు తీసుకువెళ్తున్నారని కొనియాడారు.విజయవాడ నగరంలో గతంలో వచ్చిన వరదల సమయంలో 12 రోజులు ఆయనే నగరంలో ఉండి సాధారణ స్థితిని తీసుకురావడంలో కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా కొండ ప్రాంతాల ప్రజలకు ప్రత్యేకంగా అందించిన జి.ఓ నెంబర్ 30 ద్వారా స్థలాల రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభించడం నగర ప్రజలకు వరంగా అభివర్ణించారు. ఈ సమాచారం ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు.నిరుద్యోగ భృతి అమలు కోసం డేటా సేకరణ పూర్తయిందని, త్వరలో మూడునెలల్లో ఇది కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మేలు వివరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2019లో వైసీపీ మోసపూరిత ప్రచారం, కుట్రల కారణంగా టీడీపీ ఓడిందని, ఇప్పుడు ప్రజలు మళ్లీ విశ్వసించి అవకాశమిచ్చారని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశానికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టాబత్తుని శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సొలంకి రాజు, విజయవాడ పార్లమెంట్ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు, మహిళా నాయకురాలు సుఖాసి సరిథ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి చంటి, అబ్దుల్ హర్షద్, కామాదేవరాజు వంటి సీనియర్ నాయకుల సనిధ్యంలో ఈ సమావేశం జరిగింది. తాను స్వయంగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిరోజూ 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొంటానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. "మనం చేసే మేలును ప్రజలకు చెప్పాలి, రాజకీయ ముసుగేసుకున్న కుట్రల మాయాజాలాన్ని భగ్నం చేయాలి," అని అన్నారు. "ఇది మాదిరిగా కాకుండా ఆదర్శవంతమైన పాలనకు దారి చూపించే మొదటి అడుగు," అని ఆయన వ్యాఖ్యానించారు.



# సుపరిపాలనకు తొలి అడుగు

**ప్రజల వద్దకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర**
**సంక్షేమ మార్గంలో పార్వతీపురం అడుగులు**



పార్వతీపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం నుంచి ఎన్డీఏ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, టిడిపి సీనియర్ నాయకులు హాజరయ్యారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పార్టీని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు మార్గనిర్దేశంలో భాగంగా పాలనలో పారదర్శకత, ప్రజలకు నేరుగా సేవలు అందించే విధానాలపై చర్చలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలలో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు సామాన్యునిడికి ఆసరగా నిలిచాయని వ్యాఖ్యానించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విజయాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రభుత్వాన్ని, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగుతోందన్నారు. ఇది కొత్త శకానికి నాంది అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు మోసపోయారని, నిజమైన అభివృద్ధి ఇప్పుడు కూటమి పాలనలోనే సాధ్యమవుతోందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాల్ని వారికి చేరవేయాలన్నారు. నియోజకవర్గం ప్రజల కు చేరువగా ఉండేలా తాను వ్యక్తిగతంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటానని, నియోజకవర్గంలో పలు వృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# ట్రకోమా రహిత దేశంగా భారత్


**మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ - యోగాంధ్రపైనా ప్రస్తావన - నాటి ఎమర్జెన్సీపైనా ప్రసంగం**



బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోదీ వెల్లడించా రు. ఇందు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. మోదీ 123వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను అభినందించారు. జూన్ 21న జరిగిన యోగాడే కార్యక్రమాల్లో దేశ, ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది పాల్గొన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేటా మరింత విస్తరిస్తోంది. చాలామంది ప్రజలు యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేయడంతో పాటు.. న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని మోదీ తెలిపారు. నాడు జార్జి ఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించా రు. కానీ, భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించిన వారు ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబు జగ్జీవన్‌రామ్ వంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలన్నారు. ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. దేశంలోని చిన్నారులకు వీరు ఆదర్శంగా మారారని కొనియా డారు. ఫిట్నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గిం చుకోవాలని సూచించారు.

మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని అభినం దించారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దీని ప్రత్యేకతన్నారు. ఇక తెలంగాణ భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లాలో బౌద్ధక్షేత్రాలకు విదేశాల్లో అత్యం త ప్రాధాన్యం ఉందన్నారు. అందరూ తమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు అభినందనలు తెలిపారు.

# చార్‌ధామ్ యాత్రకు బ్రేక్



భారీ వర్షాలతో ఉత్తరాఖండ్ అతలాకుతలం అవుతోంది. ఈ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులపై భారీగా కొండచరియలు విరిగిపడు తున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్ ధామ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించింది. 24 గంటలు.. అంటే ఒక రోజుపాటు ఈ యాత్రను నిలిపి వేయాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వివరించింది. వాతావర ణ పరిస్థితులు ఏ మాత్రం అనుకూలించకపోవడం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. భారీగా కొండచరియలు విరిగిపడడంతో రహదారు లు వివిధ ప్రాంతాల్లో మూసుకుపోయాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎక్కడి వారు అక్కడ ఉండి పోవాలని యాత్రికులకు ప్రభుత్వం సూచిం చింది. వాతావరణ పరిస్థితులు, రహదారులపై శిథి లాలను శుభ్రం చేసిన తర్వాత యాత్ర చేపట్టాలని స్పష్టం చేసింది. మరోవైపు హరిద్వార్, రుషికేశ్, శ్రీనగర్, రుద్ర ప్రయాగ్, సోన్ ప్రయాగ్, వికాస్ నగర్ తదితర ప్రాంతాల్లో యాత్రికులు తాత్కాలికం గా నివసించేందుకు ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే పోలీసులు, ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఘర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర పాండే వెల్లడించారు.

**విమాన ప్రమాదం..**

# కుట్ర కోణంపైనా దర్యాప్తు

**పౌర విమానయాన సహాయ మంత్రి మురళీధర్**

ఎయిరిండియా విమానం ఏఐ 171 దుర్ఘటన కేసులో కుట్ర కోణంపై కూడా దృష్టిపెట్టినట్లు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ వెల్లడించారు. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఈ కేసు దర్యాప్తు చేస్తోందని చెప్పారు. పుణెలో జరుగుతున్న ఓ కాన్ క్లేవ్‌లో ఆయన మాట్లాడారు. రికవరీ చేసిన బ్లాక్బాక్స్ ఏఏఐబీ ఆధీనం లో ఉందని.. విశ్లేషణ కోసం దానిని విదేశాలకు పంపబోమ న్నారు. "అదో విషాద ఘటన. ఏఏఐబీ పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు. కుట్ర ఏదైనా ఉందా? అనే అంశంపై కూడా దృష్టిపెట్టారు. సీసీటీవీ దృశ్యాలను విశ్లేషిస్తున్నారు. చాలా ఏజెన్సీలు దీనిలో పనిచేస్తున్నా యి. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం అవ్వడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఇది అరుదైన కేసు. దర్యాప్తు నివేదిక వస్తే గానీ.. రెండు ఇంజిన్లు విఫలం అయ్యాయా? లేక ఇంధన సరఫరాలో సమస్య ఉందా .. అనేది తెలుస్తుంది. బ్లాక్ బాక్స్ లోని కాక్పిట్ వాయిస్ రికార్డర్ లో పైలట్ల సంభాషణ నిక్షిప్తమై ఉంది.. నివేదిక మూడు నెలల్లో వస్తుంది. ఇప్పుడే దానిపై మాట్లాడటం తొందరపాటు అవుతుంది" అని మురళీధర్ చెప్పారు. విశ్లేషణ కోసం బ్లాక్ బాక్సు‌ను విదేశాలకు పంపనున్నారనే ప్రచారాన్ని మురళీధర్ కొట్టిపారేశారు. అది ఎక్కడికీ పోదని.. దర్యాప్తు సంస్థల కస్టడీలో ఉందని చెప్పారు. దేశంలో వాడుతున్న 33 డ్రీమ్ లైనర్ విమానాలను డీజీసీఏ ఆదేశాల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేశారన్నారు.



ప్రజలు ఇప్పుడు భయపడటం లేదని, వారు సౌకర్యవంతంగా ప్రయా ణిస్తున్నారని చెప్పారు. డీజీసీఏ 419 సాంకేతిక సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంపై పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు విమానయాన సంస్థలు సొంతగా ఎవర్నీ నియమించుకోకూడదని.. డీజీసీఏ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆయా సంస్థలు సుదీర్ఘ సమయం పనిచేయాలని పైలట్లపై ఒత్తిడి చేసి వేధిస్తే.. డీజీసీఏను సంప్రదించాలని సూచించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో విషాదం

**- తొక్కిసలాటలో ముగ్గురి మృతి**

**- 10 మందికి పైగా గాయాలు**

**- స్పందించిన సీఎం.. ఇద్దరిపై బదిలీ వేటు**

**- సమగ్ర దర్యాప్తునకు ఆదేశం**

ఒడిశా పూరీలో జగన్నాథుని రథయాత్ర సందర్భంగా ఆధ్యాత్మి కత వాతావరణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయం లో శ్రీగుండిచా ఆలయం సమీపానికి లక్షలాది మంది భక్తులు దైవ దర్శనానికి ఒక్కసారిగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు మరణించగా, మరో 10 మందికి పైగా గాయపడ్డారు. మహా ఉత్సవాన్ని ఆనందంగా ప్రారంభించే దుకు వచ్చిన భక్తుల ఆశలు క్షణాల్లోనే విషాదంగా మారాయి. ఈ ఘటన సమయంలో రథంపై కూర్చున్న జగన్నా థుడిని దర్శనం కోసం జనాలు భారీగా తరలివచ్చారు. దర్శన సమయంలో జన సమూహాన్ని నియంత్రించడం అక్కడి సిబ్బందికి చాలా కష్టంగా మారింది. ఆ క్రమంలో జనాలు ఒకరినొకరు తోసుకుంటూ నేలపై పడిపోయారు. దీంతో తొక్కిసలాట పరిస్థితి తలెత్తింది. దీంతో ముగ్గురు మరణించగా, మృతులందరూ ఖుర్దా జిల్లాకు చెందిన వారని చెబుతున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ప్రభాతి దాస్, బసంతి సాహు ఉన్నారు. మృతుల్లో 70 ఏళ్ల ప్రేమకాంత్ మహంతి కూడా ఉన్నారు.

**స్పందించిన సీఎం.. కీలక నిర్ణయం**

జగన్నాథుడి రథ యాత్ర సందర్భంగా పూరీలోని ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి, పలువురు గాయపడ డంపై ఒడిశా ప్రభుత్వం స్పందించింది. ఈ ఘటనపై ప్రజలకు ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝీ క్షమాపణలు చెప్పారు. ఈ తొక్కిసలాటపై సమగ్ర దర్యాప్తునకు ఆయన ఆదేశించారు. మృతు ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన చోటు చేసుకుందని పేర్కొన్నారు. బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ.. పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ ఎస్ స్వైన్, జిల్లా ఎస్పీ వినీత్ అగర్వాల్‌లపై బదిలీ వేటు వేశారు. వారి స్థానంలో జిల్లా కలెక్టర్‌గా చంచల్ రాణా, ఎస్పీగా పినాక్ మిశ్రాను నియమించారు.

# పాక్ ఆరోపణలను ఖండించిన భారత్

న్యూఢిల్లీ: పాకిస్థాన్‌లో సైనికుల వాహనమే లక్ష్యంగా చేసుకుని జరిపిన ఆత్మాహుతి దాడిలో 13 మంది సైనికులు మరణించారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ ఆరోపించింది. ఈ ఆరోపణలపై భారత్ స్పందిం చింది. పాక్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇవి తప్పుడు ఆరోపణలని తేల్చి చెప్పింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం వెల్లడించారు. శనివా రం(జూన్ 28న) నాడు ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో సైనికుల వాహనం వైపునకు ఒక వ్యక్తి వేగంగా దూసుకొచ్చి తనను తాను పేల్చేసుకున్నాడు. ఈ ఘటనలో 13 మంది సైనికులు అక్కడికక్కడే మరణిం చారు. మరో 10 మంది ఆర్మీ సిబ్బందితోపాటు 19 మంది పౌరులు తీవ్రంగా గాయపడ్డారని జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. శుక్రవారం అంటే.. జూన్ 27న దక్షిణ వజీరి స్థాన్‌లో నిఘా వర్గాలు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు సైని కులతో పాటు 11 మంది ఉగ్రవాదులు మరణించారు. ఈ ఘటన జరిగిన మరునాడే ఈ ఆత్మహుతి ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌పై పాక్ ఆరోప ణలు గుప్పించింది. ఆ దాడికి భారతదేశమే కారణమంది. అయితే, గంటల వ్యవధిలోనే ఈ ఆత్మాహుతి దాడికి పాల్ప డింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌నకు చెందిన ఉసూద్ అల్ హర్బ్ ప్రకటించారు. దీంతో పాక్ వక్రబుద్ధి మరో సారి బయటప డినట్లు అయ్యింది. కాగా, పాక్ ఆరోపణలు భారత్ తీవ్రంగా ఖండించింది. 2021లో ఆఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. అనంతరం ఆఫ్ఘానిస్థాన్ సరిహద్దుగా ఉన్న పాకిస్థాన్ ప్రాంతంలో హింస బాగా పెచ్చు రిల్లింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ పలు ఆరోప ణలను గుప్పించింది. ఈ ఆరోపణలను ఆఫ్ఘాన్ ఖండించింది. అదీ కాక.. ఈ ఏడాది బెలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వ ప్రాంతంలో ప్రభుత్వానికి, సాయుధ దళాలకు మధ్య జరుగుతున్న పోరు లో 290 మంది మృతిచెందారు.

చైతన్యరథం

# హమాస్‌తో ఒప్పందం చేసుకోండి: ట్రంప్



గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వేగంగా ముగించి.. సంధి కుదర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్ పోస్టు పెట్టారు. "గాజాలో ఒప్పందం చేసుకోండి. బందీలను వెనక్కి తీసుకురండి" అని పేర్కొ న్నారు. ఆయన గతంలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పం దాన్ని ఆమోదించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ఒత్తిడి తెచ్చినట్లైంది. గాజాలో వచ్చేవారం సంధి కుదురుతుందని ప్రకటిం చిన కొన్ని గంటల్లోనే మరోసారి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం గమనార్హం. నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయెల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించిన కొన్ని గంటల్లోనే ఈ పోస్టును పెట్టడం విశేషం. ఇజ్రాయెల్ ప్రధాని ప్రస్తుతం హమాస్తో చర్చలు జరుపుతున్నారని.. ఆ ఒప్పందం కుదిరితే బందీలు వెనక్కి వస్తారని ట్రంప్ పేర్కొన్నారు. గత బుధవారం ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇజ్రాయెల్ ప్రధానిపై కేసులు కేవలం వేధింపులు అనే అర్థం వచ్చేట్లు పోస్టు పెట్టారు. ఇరాన్‌పై యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడి మద్దతుకు నెతన్యాహు ధన్యవా దాలు తెలిపారు. ఇటీవల కాలంలో ఇజ్రా యెల్‌కు సహాయన్ని కూడా అగ్రరాజ్యం గణనీయంగా పెంచింది. వాషింగ్టన్ నుంచి ప్రపంచంలో మరే దేశానికి అంత స్థాయిలో ఆర్థిక సాయం అందలేదు. అక్టోబర్ 7వ తేదీ హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మందిని హత్య చేసింది. 251 మందిని బందీలుగా పట్టుకుపోయింది. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోగా.. 49 మంది ఇప్పటికీ హమాస్ చెరలోనే ఉన్నట్లు భావిస్తున్నారు.

# ఉక్రెయిన్‌పై అతిపెద్ద గగనతల దాడి

యుద్ధం మొదలైన నాటి నుంచి అతి పెద్ద గగనతల దాడి ఉక్రెయిన్‌పై శనివారం రాత్రి జరిగింది. రష్యా మొత్తం 537 ఆయుధా లను ప్రయోగించింది. వీటిల్లో 477 డ్రోన్లు, 60 క్షిపణులు ఉన్నాయని ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వీటిల్లో 249ని కూల్చేశామని.. మరో 226 ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యవస్థల ప్రభావంతో కూలిపోయాయని తెలిపింది. ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమ్యూని కేషన్ కమాండర్ యూరీ ఇహ్నాట్ మాట్లాడుతూ.. గత రాత్రి అతిపెద్ద దాడి జరిగిందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా ఆయుధాలను ప్రయో గించినట్లు చెప్పారు. పోలాండ్ గగనతల రక్షణ కోసం మిత్రదేశాల యుద్ధ విమానాలు రంగంలోకి దిగినట్లు పేర్కొన్నారు. ఖెర్సాన్ ప్రావిన్స్లో జరిగిన దాడుల్లో ఒకరు మరణించినట్లు అక్కడి గవర్నర్ వెల్లడించారు. ఈ దాడిలో ఉక్రెయిన్కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానం కూలిపోయి.. అందులోని పైలట్ ప్రాణాలు కోల్పోయిన ట్లు అక్కడి మిలిటరీ తెలిపింది. ఇప్పటి వరకూ ఈ యుద్ధంలో మూడు ఎఫ్-16లను రష్యా కూల్చివేసింది. ఇక ఉక్రెయిన్ తీం ప్రాంత నగరమైన ఒడెలోని ఓ అపార్ట్‌మెం టుపై రష్యా శుక్రవారం రాత్రి చేసిన డ్రోన్ దాడిలో భార్యాభర్తలు మరణించారు. ఈ దాడిలో 17 మంది తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారు లు తెలిపారు. అపార్ట్మెంట్లోని మూడు అంతస్తులు దెబ్బతిన్నాయి. మరోవైపు పశ్చిమ రష్యా, క్రిమియాపై ఉక్రెయిన్ ప్రయోగించిన 40 డ్రోన్లను



కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలో వేర్పాటువాదాన్ని పశ్చిమ దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, ఉక్రెయిన్తో చేస్తున్న యుద్ధంలో జోక్యం చేసుకుంటున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. బెలారస్ రాజధాని మిన్స్లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. "రష్యాకు వ్యతిరే కంగా ఇస్లామిక్ స్టేట్ పనిచేస్తున్నంత కాలం ఎవరూ దానిపై దృష్టి సారించరు. మాస్కోలో పేలుళ్లు నేటికీ జరుగుతున్నాయి. మా దేశంలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి, మాపై పోరాటానికి ఉగ్రవాదాన్ని సాధనంగా ఎంచుకున్న పశ్చిమదేశాల విషయంలో కూడా ఇదే జరిగింది. నాటో విస్తరణ, ఉక్రెయిన్తో వివాదాన్ని పరిష్కరించడం లాంటి వాగ్దానాలు ఇచ్చి వాటిని నిలబెట్టుకోకుండా పశ్చిమ దేశాలు రష్యాను పదేపదే మోసం చేస్తున్నాయి" అని పుతిన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ సహ వ్యవస్థాపకుడి మృతి

గాజాపై శుక్రవారం చేసిన దాడుల్లో హమాస్ సహ వ్యవస్థాపకుడు, సైనిక విభాగ కీలక నేత అయిన మహమ్మద్ ఇస్సా అల్-ఇస్సాను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. గాజాలోని సబ్రా ప్రాంతంలో జరిగిన వైమానిక దాడిలో అతడు మరణించినట్లు తెలిపింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్పై హమాస్ చేసిన దాడికి అతడే ప్రణాళిక రచించి, అమలు చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెల్ అవీవ్‌పై హమాస్ చేసిన మరిన్ని దాడుల్లో కూడా ఇస్సా హస్తం ఉన్నట్లు తెలిపింది. దాడుల్లో దెబ్బతిన్న గాజాలోని హమాస్ సంస్థాగత వ్యవస్థలను పునరుద్ధరించడానికీ అతడు పనిచేస్తున్నట్లు గుర్తించామన్నారు. మహమ్మద్ ఇస్సా గతంలో గాజా స్ట్రిప్‌లో హమాస్ బలగాలను తయారు చేయడం, వారికి శిక్షణనివ్వడంలో కీలక పాత్ర పోషించాడు. అక్టోబర్ 7 దాడి తర్వాత ఇజ్రాయెల్ హమాస్‌లోని



అనేకమంది ఉన్నత స్థాయి అధికారులను హతమార్చింది. వీరిలో హమాస్ చీఫ్ యాహ్యా సిన్వార్, ముఖ్య నేత సలేహ్ అరౌరీ, హెజ్బొల్లా నిఘా అధినేత అబ్బాస్ అల్-హసన్ వాహ్బీ, అక్టోబరు 7 నాటి దాడుల కీలక సూత్రధారి ఆబ్దల్ హదీ సబా వంటి వారు ఉన్నారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజాకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలవగా.. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో మరికొందరు మృతిచెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,08,333 మందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది.

## వెనిస్‌లో అమెజాన్ అధిపతి భారీ వివాహం

*- ఖర్చు ఎంతైందో తెలుసా?*



అమెజాన్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన జెఫ్ బెజోస్ 61 ఏళ్ల వయసులో రెండో వివాహం చేసుకున్నారు. తన ప్రియురాలు, 55 ఏళ్ల లారెన్ శాంచెజ్‌ను ఇటలీలోని వెనిస్‌లో పెళ్లాడారు. ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ భారీ వివాహంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసినా జెఫ్ బెజోస్ మాత్రం వెనకడుగు వేయలేదు. వెనిస్‌లోని లాగూన్ ఐలాండ్‌లో వీరి వివాహం జరిగింది. ఈ వివాహానికి భారీగా ఖర్చు అయినట్టు సమాచారం. పెళ్లికి వచ్చే అతిథుల కోసం వెనిస్‌లో లగ్జరీ హొటల్ అమన్ వెనిస్‌ను బుక్ చేశారు. ఈ హొటల్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ వివాహం కోసం జెఫ్ బెజోస్ ఏకంగా 55 మిలియన్ డాలర్లు (రూ.548 కోట్లు) ఖర్చుపెట్టినట్టు సమాచారం. యూరప్‌లో ఇంత భారీ వెడ్డింగ్ ఇదే అని తెలుస్తోంది. ఎంగేజ్‌మెంట్ సంద ర్భంగా బెజోస్ తన ప్రియురాలికి 2.5 మిలియన్ డాలర్ల విలువైన డైమండ్ రింగ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చినట్టు ప్రచారం జరిగింది. కాగా, ఈ వివాహానికి 200 మందికి పైగా అతిథులు హాజరైనట్టు తెలుస్తోంది. ఈ భారీ వివాహానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, ప్రముఖ జర్నలిస్ట్ ఓప్రా విన్‌ఫ్రే, కిమ్ కర్దేషియాన్, కోలే కర్దేషియాన్, జోర్డాన్ రాణి రనియా తదితరులు హాజరయ్యారు. కాగా, వివాహం అనంతరం ఫొటోలను లారెన్ శాంచెజ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. తన పేరును లారెన్ శాంచెజ్ బెజోస్‌గా మార్చుకున్నారు.

## 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'పై మస్క్ విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'పై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ మరోసారి విమర్శలు గుప్పించారు. ట్రంప్ ప్రతిపాదిస్తున్న బిల్లు మూర?పు చర్య అని, విధ్వంసకారకమని మరోసారి స్పష్టం చేశారు. ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే అమెరికాకు వ్యూహాత్మక నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. 'సెనెట్ ముసాయిదా బిల్లుతో లక్షల్లో ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుంది. మన దేశానికి వ్యూహాత్మక కీడు జరుగుతుంది. ఈ బిల్లుతో పాత తరం పరిశ్రమలకు ఉచితాలు, కొత్త తరం పరిశ్ర మలకు నష్టం మిగులుతుంది' అని ఎక్స్ వేదికగా స్పందించారు. ట్రంప్ ప్రతిపాదిత బిల్లుకు అమెరికా ఎగువ సభ సభ్యుల మద్దతు ఉంది. ఈ విషయంలో జూలై 4 లోపు పురోగతి సాధిం చాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. దీంతో, రిపబ్లికన్ పార్టీ సెనెటర్లు గడువు లోపు పని పూర్తి చేసేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. తాజా బిల్లులో కొన్ని పరిశ్రమలకు పన్ను రాయితీలతో పాటు మెడికెయిడ్ కార్యక్రమం నిధుల్లో కోతలు, రక్షణ, డిపోర్టేషన్‌కు అదనపు నిధుల కేటాయింపు వంటి అనేక అంశాలు ఉన్నాయి. ఈ బిల్లులో సరిహద్దులు, దేశ భద్రతకు ఏకంగా 350 బిలియన్ డాలర్లు కేటాయించారు. అమెరికా-మెక్సికో సరిహద్దు గోడను విస్తరించేందు కు 46 బిలియన్ డాలర్లు, వలసదారుల డిటెన్షన్ బెడ్స్ కోసం 45 బిలియన్ డాలర్లు, వలసల శాఖలో 10 వేల మంది సిబ్బంది నియామకం కోసం భారీగా నిధులను కేటాయించారు. అమెరికా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అక్రమ వలసదారులను దేశం దాటించాలన్న ట్రంప్ నిర్ణయానికి ఈ బిల్లు కీలకంగా మారింది. డెమొక్రటిక్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా రిపబ్లికన్లు మాత్రం బిల్లు ఆమోదానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, మెడికెయిడ్, ఫుడ్ స్టాంప్స్ కార్యక్రమాలకు నిధుల కోతపై సొంత పార్టీలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# టీ20 వరల్డ్ కప్ విజయానికి ఏడాది

- పంత్ నాటకంతో గెలిచామిలా
- గుర్తు చేసుకున్న రోహిత్‌శర్మ

జూన్ 29, 2024.. ఈ తేదీ భారత క్రికెట్ చరిత్రలో ఎప్ప టికీ మర్చిపోలేనిది. ఈ రోజునే టీ20 వరల్డ్ కప్-2024ను గెలుచుకుంది టీమిండియా. సరిగ్గా ఏడాది కింద జరిగిన ఫైనల్ సమరంలో సౌతాఫ్రికాను 7 పరుగుల తేడాతో మట్టికరిపించింది రోహిత్ సేన. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు, ఫీల్డర్లు సమష్టిగా రాణించడంతో అద్భుతమైన విజయం అందుకుంది. అయితే మ్యాచ్‌ను మలుపు తిప్పిన క్షణం మాత్రం వికెట్ కీపర్ రిషబ్ పంత్ తీసుకున్న బ్రేక్ అనే చెప్పాలి. దీనిపై తాజాగా స్పం దిం చాడు భారత వన్డే సారథి రోహిత్ శర్మ. పంత్ నాటకం వెను క అసలు నిజం ఏంటో అతడు బయటపెట్టాడు. 'సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో అప్పటికి 30 బంతుల్లో 30 పరుగులు కావాలి. అప్పుడే చిన్న విరామం దొరికింది. పంత్ తన బుర్రను వాడి కాసేపు మ్యాచ్‌ను ఆపేశాడు. మోకాలి గాయం ఇబ్బంది పెడుతుండటంతో ట్రీట్‌మెంట్ తీసుకొని ఆడాడు. దీని వల్ల మ్యాచ్ కాస్త నెమ్మదించింది. అప్పటికి ఊపు మీదున్న ప్రొటీస్ బ్యాటర్ల రిథమ్ దెబ్బతింది. క్లాసెన్ గేమ్ ఎప్పుడు మొదల వుతుందా అని ఎదురుచూశాడు. మ్యాచ్ షురూ అయ్యాక అత డు ఔట్ అయ్యాడు. ఆ తర్వాత విక్టరీ కొట్టాం. అయితే పంత్ చేసిన పని వల్లే




గెలిచామని అనడం లేదు. కానీ అతడు బుర్ర వాడటం జట్టుకు చాలా మంచి చేసింది' అని రోహిత్ బయట పెట్టాడు. మ్యాచ్‌ను స్లో చేయాలనే ఉద్దేశంతో కావా లనే పంత్ గాయం పేరుతో నాటకం ఆడాడని హిట్ మ్యాన్ తెలిపాడు. ఈ బ్రేక్ వల్ల మూమెంటమ్ మొత్తం సౌతాఫ్రికా నుంచి టీమిండియా వైపు తిరిగిందని, అలా తమకు విజయం దక్కిందని నాటి జ్ఞాపకాన్ని వివరించారు. కాగా ఆ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ విఫల మయ్యాయి. అయితే కోహ్లీ, అక్షర పటేల్ రాణించ డంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 176 పరుగు లు చేసింది.




## రాహుల్ ఆగడిక!

- వన్ మ్యాచ్ పెర్ఫార్మర్‌గా మిగలడు
- ఆసక్తి రేపుతున్న మంజ్రేకర్ వ్యాఖ్యలు



భారత స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. బ్యాట్ చేతికి అందుకుంటే చాలు పరుగుల వరద పారిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ-2025 నుంచి అతడి బ్యాట్ ఓ రేంజ్‌లో గర్జిస్తోంది. జట్టు గెలుపు కోసం డిఫెన్స్ చేయడంతో పాటు పించ్‌హిట్టర్‌లా ఫోర్లు, సిక్సులతో విరుచుకుపడేందుకూ రాహుల్ వెనుకాడటం లేదు. చాంపియన్స్ ట్రోఫీ-2025, ఐపీ ఎల్-2025లో కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో అందరి మనసులను దోచుకున్న రాహుల్.. ఇంగ్లండ్ పర్యటనలోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. లీడ్స్ వేదికగా స్టోక్స్ సేనతో జరిగిన తొలి టెస్ట్‌లో క్లాసికల్ నాక్‌తో ఆకట్టుకున్నాడు. సెంచరీతో జట్టు విజ యం కోసం శాయశక్తులా ప్రయత్నించాడు. అయితే రాహుల్ ఇక్కడితో ఆగడని.. ఇక ముందు అతడి బ్యాట్ మరింతగా గర్జిస్తుం దని సీనియర్ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అంటున్నాడు. 'లీడ్స్ టెస్ట్‌లో రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడారు. పంత్ టెస్టుల్లో ఆడటాన్ని ఇష్టపడతాడు. ఈ మధ్య అతడు ఎక్కువగా పరుగులు చేయలేదు. అందుకే రాణించాలనే కసి, పట్టుదలతో కనిపించాడు. లీడ్స్‌లో పరుగులు చేయాలనే దాహంతో బ్యాటింగ్ చేశాడు. దీన్నే ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లోనూ కొనసాగిస్తాడని భావిస్తున్నా. అయితే పంత్‌తో పాటు తప్పక రాణించాల్సిన పరిస్థితుల్లో మరో బ్యాటర్ ఉన్నాడు. అతడే కేఎల్ రాహుల్. అతడు టీమ్‌లో సీనియర్ క్రికెటర్. లీడ్స్ టెస్ట్ ఫామ్‌నే రాహుల్ సిరీస్ మొత్తం కొన సాగించాల్సి ఉంటుంది. భారత క్రికెట్‌కు అతడి అవసరం ఉంది. ఒక సెంచరీతో అతడు ఆగడు. వన్ మ్యాచ్ పెర్ఫార్మర్‌గా మిగ లడు' అని మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు. కాగా, రెండో టెస్ట్ కోసం రాహుల్ తీవ్రంగా కసరత్తులు చేస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు రాహుల్ తగ్గడంటూ మంజ్రేకర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. దీంతో కేఎల్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని.. సిరీస్‌లో విధ్వంసం తప్పదని నెటిజన్స్ అంటున్నారు.

## సిక్సర్ కొట్టి..ప్రాణాలు విడిచాడు

*మారిన జీవన శైలి వల్ల ఈ మధ్య చిన్న పెద్దా అనే తేడా లేకుండా చాలామంది గుండెపోటుతో హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మంచి ఫిట్నెస్ కలిగిన వ్యక్తులు కూడా గుండెపోటు (%ఎముతీ ాచ్ఖుఎ\%)తో చనిపోతున్నారు. తాజాగా పంజాబ్లోని ఫిరోజ్పుర్కు చెందిన హర్జీత్ సింగ్ అనే లోకల్ క్రికెటర్ స్కూల్ మైదానంలో క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. సిక్స్ కొట్టిన తర్వాత పిచ్ మధ్యలోకి వెళ్లిన అతను అలసటతో కాసేపు కూర్చునే ప్రయత్నం చేశాడు. అయితే, ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన వెంటనే మైదానంలోని ఇతర క్రికెటర్లు వెంటనే అతడి వద్దకు చేరుకుని సీపీఆర్ చేసే ప్రయత్నం చేశారు. అయినా, ఫలితం లేకపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.*

# భారత్-పాక్ పోరుకు రెడీ!

- వచ్చే నెలలో ఆసియాకప్ షెడ్యూల్ విడుదల
- అంతా బీసీసీఐ చేతుల్లోనే నిర్ణయం






పహల్గాం దాడితో భారత్-పాకిస్థాన్ నడుమ ఉద్రిక్తతలు తలెత్తాయి. శత్రుదేశం చేసిన గాయానికి ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది ఇండియా. దీని తర్వాత ఇరు దేశాలు దాడులు-ప్రతిదాడులు చేసుకోవడం, పాక్‌కు మన జవాన్లు మూడు చెరువుల నీళ్లు తాగించడం తెలిసిందే. మనతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో వాళ్లకు తెలిసొచ్చింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టినా త్వరలో మరో యుద్ధం జరగనుంది. అయితే ఈసారి రెండు దేశాల జట్లు మైదానంలోకి దిగి తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఆసియా కప్-2025లో భాగంగా భారత్-పాకిస్థాన్ మధ్య వార్ జరగనుంది.

### ఆసియా కప్ షెడ్యూల్

పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని రకాల సంబంధాలు తెంచుకుంది భార త్. క్రికెట్ రిలేషన్స్ కూడా కట్ చేసేసింది. ఆ టీమ్‌తో భవిష్యత్తులో ఏ సిరీస్ కూడా ఉండదని, ఐసీసీ ఈవెంట్లలో పాక్‌తో మ్యాచులను భారత్ నిషేధిస్తుందని వార్తలు వినిపించాయి. దీంతో ఇక ఇండో-పాక్ క్లాష్ చూడలేమని అంతా అనుకున్నారు. కానీ త్వరలో జరిగే ఆసియా కప్‌లో ఈ ఇరు జట్లు తలపడటం ఖాయమని తెలుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 10 నుంచి ఈ టోర్నీ ని మొదలుపెట్టాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) పెద్దలు భావిస్తున్నారని సమాచారం. జూలై మొదటివారంలో టోర్నీ షెడ్యూల్‌ను విడుదల చేస్తారట. ఈసారి టీ20 ఫార్మాట్ లో మ్యాచులు ఉంటాయని తెలుస్తోంది.

### అంతా బీసీసీఐ చేతుల్లోనే..

ఏసీసీ పెద్దలు అనుకున్నది అనుకున్నట్లు జరిగితే సెప్టెంబర్ 10 నుంచి ఆసియా కప్ మొదలవడం ఖాయమని సమాచారం. భార త్, పాకిస్థాన్, శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్, యూఏఈ టోర్నీలో పాల్గొంటా యని వినిపిస్తోంది. యూఏఈలో మ్యాచులు జరుగుతాయని తెలుస్తోంది. కాగా, ఆసియా కప్-2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఇండియా-పాక్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు నెలకొనడంతో టోర్నీని యూఏఈకి తరలిం చాలని ఏసీసీ పెద్దలు నిర్ణయించారట. అయితే షెడ్యూల్ విడుదలై టోర్నీ మొదల య్యేంత వరకు ఆసియా కప్ జరుగుతుం దా? లేదా? అనేది చెప్పలేని పరిస్థితి. పాక్‌తో ఆడే విషయంలో బీసీసీఐ తీసుకునే నిర్ణయాన్ని బట్టే టోర్నీ నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పెళ్లి చేసుకుంటానని మోసం

- ఆర్సీబీ క్రికెటర్‌పై యువతి ఫిర్యాదు




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్రికెటర్ యశ్ దయాల్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఓ యువతి ఆరోపించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన ఓ యువ తి ఈ ఆరోపణలు చేసింది. తనను మోసం చేసిన యశ్ దయాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యూపీ సీఎం ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నెల 14వ తేదీన మహిళా పోలీసులకు ఫిర్యా దు చేశానని, కానీ, వారు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని తెలిపిం ది. తాను యశ్ దయాల్‌తో ఐదేళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉన్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి అతడి ఇంటికి కూడా తీసుకెళ్లాడని తెలి పింది. కాబోయే కోడలు అంటూ ఇంట్లో కూడా పరిచయం చేశాడ ని, ఆ తర్వాత తనను శారీరకంగా, మానసికంగా హింసించాడని ఫిర్యాదులో పేర్కొంది. అతడికి ఇతర మహిళలతో కూడా సంబంధా లున్నాయని తెలిసిందని తెలిపింది. యశ్ దయాల్‌తో తాను దిగిన ఫొటోలను, తీసుకున్న వీడియోలను, వీడియో కాల్స్, ఛాటింగ్ స్క్రీన్ షాట్స్‌ను కూడా ఆ ఫిర్యాదుతో పాటు ఆధారాలుగా ఆ యువతి జత చేసింది. యశ్ దయాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు స్పందించిన సీఎం కార్యాల యం సంబంధిత పోలీస్ అధికారుల నుంచి నివేదిక కోరినట్టు తెలుస్తోంది.